# దుఆ

## ఒక దివ్యౌషధం

వ్యాధులు, రోగాలు వస్తే మందులు వాడతాము.
మరి జీవితంలో కష్టాలు, బాధలు ఎదురైతే.....?

అందుకు అల్లాహ్ ప్రసాదించిన
అద్భుతమైన ఔషధం 'దుఆ' (ప్రార్థన).

దుఆ చేయవలసిన
సమయం, దుఆ విధానం,
దుఆ నియమాలు,
సూత్రాలు,
దుఆలో చేయవలసినవి
చేయకూడనివి ఇలా ఎన్నో
అంశాలు పొందుపరచబడ్డాయి
ఈ చిరు పుస్తకంలో.




https://teluguislam.net

**How to Make Dua?**

(Telugu)

# దుఆ
## ఒక దివ్యౌషధం

కూర్పు:

ముహమ్మద్ హమ్మాద్ ఉమరి

పర్యవేక్షణ:

ఎస్.ఎమ్. రసూల్ షర్ఫీ

ప్రకాశకులు

శాంతిమార్గం పబ్లికేషన్ & చారిటబుల్ ట్రస్ట్

**(రిజిష్టర్డ్ నెం.406/2013)**

**హైదరాబాద్**

https://teluguislam.net

Title of the Book : **How to Make Dua?** (Telugu)

Prepared by : Muhammad Hammad Omari, S.M Rasool Sharfi

Revised by : Manzoor Ahmed Omari

© *All Rights Reserved with Publishers*

First Edition : August 2010

10th Edition : December 2018

Copies : 2000

Price : **Rs.30/-**

*Publisher :*

**Shanti Margam Publication & Charitable Trust** (Regd. No.406/2013)
Jah Manzil, Beside Quadria Masjid
Sayeedabad Colony, Hyderabad.
**Cell : 9676144697, 7386785012**
E-mail: shantimargam@gmail.com



## దుఆ ఒక "దివ్యౌషధం"

ఈ లోకంలో కష్టాలు, బాధలు ఎవరికి తీపి?! కష్టాల నుంచి విముక్తిని ఆశించటం, సుఖాలకు గాను ఆనందించటం మానవ సహజ లక్షణం. ఎంత గొప్ప ఓర్పు కలవారైనా, తాము అన్ని రకాల శిక్షల నుంచి సురక్షితంగా ఉండాలనే ఆకాంక్షిస్తారు. చిన్న కష్టం కూడా తమ దరి చేరరాదని కోరుకుంటారు.

సాధారణంగా మనుషులకు కలిగే వ్యాధులు, రోగాల వంటివే కష్టాలు, బాధలు కూడా. అల్లాహ్ ఈ లోకంలో ప్రతి రోగానికి చికిత్సను తయారు చేసి ఉంచాడు. ఆ విధంగా ప్రతి వ్యాధికి అల్లాహ్ తరపున ఒక మందు అందుబాటులో ఉంది. మరి కష్టాలకు, బాధలకు ఆయన దృష్టిలో అత్యంత ప్రభావవంతమైన మందు ఏదో తెలుసా? అదే దుఆ (ప్రార్థన). కాకపోతే, ఆ దివ్యౌషధాన్ని సక్రమంగా వినియోగించుకోవటం మనుషులకు తెలిసి ఉండాలి.

కేవలం కష్టాలను దూరం చేసుకోవటానికే కాదు, ఈ లోకంలో సంతృప్తికర ఆనందాన్ని అంది పుచ్చుకోవాలన్నా, సుఖమయ సంతోషాన్ని తమ పాదా

https://teluguislam.net

క్రాంతం చేసుకోవాలన్నా మనిషికి ప్రార్థనే ఏకైక సాధనం. అంతే కాదు, ప్రార్థన అత్యంత పుణ్యప్రద మైన ఒక ఆరాధన కూడా.

ప్రార్థన చేసే సరైన విధానం తెలియని కారణంగా, తాము ఎంతగా ప్రార్థించినా తమ ప్రార్థనలు స్వీకరించ బడటం లేదని చాలామంది తరచూ వాపోతుం టారు. ముఖ్యంగా అలాంటి వారికోసమే ఈ చిరు పుస్తకం రూపొందించబడింది. ఇందులో ప్రార్థనా సమయం, ప్రార్థనా విధానం, ప్రార్థనా పలుకులు, ప్రార్థనలో సముచిత, అనుచిత విషయాలు మొదలగు నవన్నీ పొందుపరచబడ్డాయి. మొత్తానికి ఈ చిరు పుస్తకం తెలుగు ప్రజలందరికీ ప్రయోజనకరం కాగల దని ఆశిస్తున్నాం.

పరమ ప్రభువైన అల్లాహ్ మనందరికీ 'దుఆ' దివ్యౌషధాన్ని సక్రమంగా వినియోగించుకునే సౌభా గ్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటూ....

– ఎస్.ఎమ్.రసూల్ షర్ఫీ



## లోపలి పేజీల్లో...


- ప్రార్థన (దుఆ) అంటే... 7
- ప్రార్థన గొప్పతనం గురించి ప్రవక్త ముహమ్మద్ (స) ప్రియ పలుకులు 9
- మానవుల ప్రార్థనలను ఆలకించేది ఎవరు? 10
- ఆపద మొక్కులవాడు అల్లాహ్ మాత్రమే 11
- అపోహలు వీడండి! 13
- ప్రార్థన అంటే ఆరాధనే ! 19
- ప్రార్థనలు ఆమోదించబడే వేళలు... 21
- దుఆలు స్వీకరించబడటం లేదని నిరాశ చెందుతున్నారా?! 25
- మూడు ముఖ్య సూత్రాలు 27
- ప్రార్థన చేసే విధానం 29
- నాలుగు షరతులు 31
- ప్రార్థన చేయనివారిపై అల్లాహ్ కోపం 32
- ఈ నియమాలు పాటిస్తున్నారా?! 33


https://teluguislam.net

○ ఇలా ప్రార్థించుకోవటంలో అభ్యంతరం ఏమీ లేదు 37
○ 'పశ్చాత్తాపం' 'క్షమాభిక్ష' ప్రతి వేడుకోలులోనూ కీలకం కావాలి 39
○ విధిరాతను మార్చగలిగేది ప్రార్థన ఒక్కటే! 43
○ ప్రార్థనలో ఈ పదాలు వాడితే మంచి ఫలితం ఉంటుంది 46
○ జాగ్రత్త! ప్రార్థనలో ఈ పనులు చేయకండి 51
○ ఎవరికీ శాపనార్థాలు పెట్టకండి 55
○ ప్రార్థనలు స్వీకరించబడే సౌభాగ్యవంతులు వీరు 58
○ ఈ లోపాలు ఉన్నవారు ప్రార్థన స్వీకారానికి అనర్హులు 61
○ పుణ్యక్షేత్ర సందర్శనకు వెళ్తున్నారా?! 63
○ కొన్ని సమగ్రమైన ప్రార్థనలు 65
○ దుఆ ఇలా చేయండి! 80

✧ ✧ ✧



## ప్రార్థన (దుఆ) అంటే.....

అశాశ్వతమైన ఈ లోకంలో కష్టం - సుఖం, అదృష్టం - దురదృష్టం, మిత్రులు - శత్రువులు, ఆరోగ్యం - అనారోగ్యం లాంటి సుఖదుఃఖాలెన్నింటినో సృష్టించాడు అల్లాహ్. మనిషి తను పుట్టినప్పటి నుంచి చనిపోయేవరకు తరచూ ఇలాంటివాటికి గురవుతూనే ఉంటాడు. అయితే మనిషి తనకు కలిగే కష్టాల నుంచి, ఎదురయే ఆపదల నుంచి రక్షణ పొందటానికి ఎన్నో పద్ధతులను, ముందు జాగ్రత్తలను కూడా తెలియజేశాడు అల్లాహ్. అలాంటి వాటిలో ఒకటి ప్రార్థన (దుఆ). దుఃఖానికి, కష్టాలకు గురైన దాసులు అల్లాహ్‌ను మొరపెట్టుకోవటాన్నే ప్రార్థన (దుఆ) అంటారు.

https://teluguislam.net

తనను ప్రార్థించే దాసులను అల్లాహ్ ప్రేమిస్తాడు. దీనికి భిన్నంగా తనను ప్రార్థించని దాసులను అల్లాహ్ కూడా పట్టించుకోడు. వారి దుఃఖాలను, ఆపదలను వారి నుంచి దూరం చేయడు.

### ప్రార్థన ఒక గొప్ప కానుక!

దైవప్రవక్త (స) ప్రవచనం: "బ్రతికున్నవారు చనిపోయిన వారికి ఇవ్వగల ఉత్తమకానుక వారి పాపాల మన్నింపుకోసం అల్లాహ్‌ను వేడుకోవడం" (బైహఖీ). చనిపోవటానికి కొంత కాలం ముందు దైవప్రవక్త (స) అస్వస్థతకు లోనయ్యారు. గతించిన తన ప్రాణ స్నేహితుల స్మృతులు ఆయన్ని తొలచివేయసాగాయి. అప్పుడు ఆయన (స), మదీనాలోని స్మశాన వాటికకు వెళ్ళి చాలాసేపటి వరకు అల్లాహ్ సన్నిధిలో చేతులెత్తి గతించిన సహచరుల ముక్తి కోసం ప్రార్థించారు. మొత్తానికి 'ప్రార్థన' (దుఆ) గొప్ప ఆరాధన మాత్రమే కాదు, తోటి ముస్లిం సోదరులకు మనం ఇవ్వగలిగే అత్యుత్తమ కానుక కూడాను!



## ప్రార్థన గొప్పతనం గురించి ప్రవక్త ముహమ్మద్ (స) ప్రియ పలుకులు

- "అల్లాహ్ దృష్టిలో ప్రార్థన కన్నా గొప్ప ఆచరణ మరేదీ లేదు." (తిర్మిజీ - హసన్)
- "ఒక్క ప్రార్థన తప్ప మరేదీ విధివ్రాతను మార్చజాలదు." (తిర్మిజీ - హసన్)
- "దాసుడు తన సన్నిధిలో చేతులెత్తి ప్రార్థించినప్పుడు అతన్ని ఒట్టి చేతులతో పంపటానికి మీ ప్రభువు అల్లాహ్ సిగ్గుపడతాడు."

(ఇబ్నె మాజా - సహీహ్)

"ప్రార్థన ఆరాధనకు ప్రాణం"
(తిర్మిజీ)

https://teluguislam.net

## మానవుల ప్రార్థనలను ఆలకించేది ఎవరు?

కలత చెందినవాడు మొరపెట్టుకున్నప్పుడు, అతని మొరను ఆలకించి, అతని వ్యాకులతను దూరం చేసేవాడెవడు? మిమ్మల్ని భూమికి ప్రతినిధులుగా చేసేవాడెవడు? ఏమిటీ, అల్లాహ్ తోపాటు మరో ఆరాధ్య దేవుడు కూడా ఉన్నాడా? మీరు మాత్రం గుణపాఠం గ్రహించేది బహు తక్కువ.

(ఖుర్ఆన్ 27 : 62)



## ఆపద మొక్కులవాడు అల్లాహ్ మాత్రమే

తన దాసులు తనను ప్రార్థించటాన్ని అల్లాహ్ అమితంగా ఇష్టపడతాడు. తన ప్రార్థన పట్ల నిర్లక్ష్యం వహించేవారిని ఆయన ఎంతమాత్రం ఇష్టపడడు. అలాగే ప్రార్థన విషయంలో తన దాసులు ఇతర మధ్యవర్తులను (ఉదా:- చనిపోయిన ప్రవక్తలను, పుణ్యాత్ములను, వలీలను) ఆశ్రయించటాన్ని కూడా ఆయన అస్సలు ఇష్టపడడు. తన తరపున ప్రపంచ ప్రజలకు ఈ సందేశం అందజేయమని అల్లాహ్ తన ప్రవక్త ముహమ్మద్ (స)కు దివ్యఖుర్ఆన్‌లో ఈ విధంగా పురమాయించాడు.

https://teluguislam.net

"(ఓ ప్రవక్తా!) నా దాసులు నా గురించి నిన్ను అడిగితే, నేను (వారికి) అత్యంత సమీపంలోనే ఉన్నాననీ, పిలిచేవాడు నన్ను ఎప్పుడు పిలిచినా నేను అతని పిలుపును ఆలకించి ఆమోదిస్తానని (నువ్వు వారికి చెప్పు). కాబట్టి వారు కూడా నా ఆదేశాన్ని శిరసావహించాలి, నన్ను విశ్వసించాలి (ఈ విషయం నీవు వారికి తెలియజేయి). తద్వారానే వారు సన్మార్గ భాగ్యం పొందగల్గుతారు."

*(ఖుర్‌ఆన్ 2 : 186)*

మరోచోట ఆయన స్వయంగా ఇలా ప్రకటిస్తున్నాడు:

"మీరు నన్నే ప్రార్థించండి. నేను మీ ప్రార్థనలను ఆమోదిస్తాను. నా ఆరాధన (ఇబాదత్) పట్ల గర్వాహంకారాలు ప్రదర్శించేవారు త్వరలోనే అవమానితులై నరకంలో ప్రవేశించటం ఖాయం."

*(ఖుర్‌ఆన్ 40 : 60)*



## అపోహలు వీడండి!

మానవులందరూ - వారు సత్పురుషులైనా, పాపాత్ములైనా నేరుగా అల్లాహ్‌నే ప్రార్థిస్తూ ఉండాలని, అలా ప్రార్థించనివారికి శిక్ష కూడా పడుతుందని దివ్యఖుర్‌ఆన్ వాక్యాల్లో చెప్పబడింది. పాపాత్ముల ప్రార్థనలను అల్లాహ్ ఆమోదించడన్న మాట ఎంత అవాస్తవమో పుణ్యాత్ముల ప్రతి వేడుకోలునూ ఆయన అంగీకరిస్తాడన్న భావన కూడా అంతే అసత్యం.

**మానవ చరిత్రలో జరిగిన అలాంటి కొన్ని ఉదాహరణలను పరిశీలిద్దాం.**

ప్రవక్త నూహ్, తన కుమారుడు తన కళ్లముందే భయంకరమైన తుఫానులో చిక్కుకొని నీటి ముంపుకు గురవుతుంటే చూసి సహించలేక, తన కుమారుడు దుర్జనుడని తెలిసి కూడా కడుపు తీపితో,

https://teluguislam.net

అతన్ని కాపాడమని అల్లాహ్‌ను వేడుకున్నారు. కాని అల్లాహ్ ఆయన వేడుకోలును ఆమోదించలేదు. పైగా దుర్మార్గుల రక్షణ కోసం తనను ప్రార్థించవద్దని నూహ్ ప్రవక్తను సున్నితంగా మందలించాడు.

(చూడండి ఖుర్‌ఆన్ *11:45,46*)

ఎంతో దూరం ఎందుకు?! మన ప్రియ ప్రవక్త, అంతిమ దైవసందేశహరులు ముహమ్మద్ (స) అల్లాహ్‌ను మూడు కోరికలు కోరారు.

1. గత కాలాల్లో మాదిరిగా నా ఉమ్మత్(సమాజం) మొత్తం ఒకేసారి కరవు కాటకాలతో నాశనం కాకూడదు.
2. గత జాతులు నాశనమైనట్లు నా సమాజమంతా ముంపుకు గురై నాశనమవకూడదు.
3. నా సమాజంలో అంతర్యుద్ధాలు చెలరేగ కూడదు.

అల్లాహ్ తర్వాత సృష్టిలో అందరి కంటే గొప్ప వారు ముహమ్మద్ (స). మరి అంతటి మహానుభావు



లైనప్పటికీ ఆయన చేసిన మూడు ప్రార్థనలనూ అల్లాహ్ ఆమోదించలేదు. మొదటి రెండు ప్రార్థనలను ఆమోదించి మూడోదాన్ని తిరస్కరించాడు.

## కళ్ళు తెరిపించే ఇంకో ఉదాహరణ

దైవప్రవక్త ఇబ్రాహీం (అ) ప్రవక్తల పితామహుని గా పేరుగాంచారు. ఆయన గురించి హదీసు గ్రంథాల్లో ఇలా చెప్పబడింది.

పరలోకంలో ఇబ్రాహీం ప్రవక్త, బహుదైవారాధకుడైన తన తండ్రిని నరకాగ్ని నుంచి రక్షించమని అల్లాహ్‌ను వేడుకుంటారు. కాని అల్లాహ్ ఆయన వేడుకోలును ఆమోదించడు. “బహు దైవారాధన చేయటమంటే నా దాసుడు నా మేలును మరిచిపోవటంతో సమానం. అలాంటి కృతఘ్నుల కోసం నేను స్వర్గాన్ని నిషేధించాను. వారి గురించి ఎవరైనా సిఫారసు చేయటం కూడా నాకు ఇష్టం ఉండదు” అని ఇబ్రాహీం ప్రవక్తను మందలిస్తూ, ఆయన తండ్రిని పరమ జుగుప్స కలిగించే, వికృతమైన ఒక

https://teluguislam.net

జంతువు ఆకారంలోకి మార్చి నరకంలో పడవేస్తాడు అల్లాహ్. (బుఖారి)

## అల్లాహ్ కారుణ్యం పట్ల నిరాశ చెందకండి

పుణ్యాత్ముల ప్రతి వేడుకోలును అల్లాహ్ అంగీకరిస్తాడు అనే భావన సరైనది కాదని పై ఉదాహరణల ద్వారా మనకు బోధపడుతోంది. అలాగే పాపాత్ముల ఏ ఒక్క ప్రార్థననూ అల్లాహ్ స్వీకరించడు అనే భావన కూడా సరైనది కాదు. ఈ వాస్తవాన్ని ఖుర్ఆన్ హదీసుల సాక్ష్యాధారాలతోనే పరిశీలిద్దాం.

హదీసులో ఒక సుదీర్ఘమైన సంఘటన ఉంది. దాని ప్రకారం ఇస్రాయీల్ సంతతికి చెందిన ఒక వ్యక్తి 100 హత్యలు చేస్తాడు. తర్వాత పశ్చాత్తాపంతో అల్లాహ్ వైపుకు మరలుతాడు. పాపాలపై కుమిలి పోతూ క్షమాభిక్ష వేడుకుంటాడు. అల్లాహ్ అతను చేసిన సత్యమైన పశ్చాత్తాపాన్ని అంగీకరించి తన కారుణ్యంతో అతని పాపాలన్నింటిని తుడిచివేస్తాడు.

అంటే అసలు ప్రార్థన స్వీకారమనేది పూర్తిగా



అల్లాహ్ ఇష్టాయిష్టాలపైనే ఆధారపడి ఉంటుందన్న మాట. ఆయన తనకు ఇష్టమైనప్పుడు, తాను కోరిన వారి, తాను సముచితమని భావించినన్ని ప్రార్థనలను ఆమోదిస్తాడు. అలాగే సముచితం కాదని భావించినవారి ప్రార్థనలను త్రోసిపుచ్చుతాడు కూడా.

దాసులు చేసే పశ్చాత్తాపాన్ని బట్టి అల్లాహ్ వారి ప్రార్థనలను అంగీకరిస్తాడే గాని ప్రార్థించేవాడు పుణ్యాత్ముడా? పాపాత్ముడా? అని చూడడు. మా లాంటి పాపాత్ముల వేడుకోలును ఎంతో మహోన్నతుడైన అల్లాహ్ ఎలా స్వీకరిస్తాడు? అనే భావనలో ఉన్న ప్రతి ఒక్కరికీ ఈ దైవవచనం కనువిప్పు కలిగించాలి. అనంత కరుణామయుడైన అల్లాహ్ సప్తాకాశాల నుంచి ఇలా ప్రకటిస్తున్నాడు:

**"ఓ నా దాసులారా! మీరు అల్లాహ్ కారుణ్యం పట్ల నిరాశ చెందకండి. నిశ్చయంగా అల్లాహ్ పాపాలన్నింటినీ క్షమిస్తాడు. నిజంగా ఆయన అమితంగా క్షమించేవాడు. అపారంగా కరుణించేవాడు."**

***(ఖుర్ఆన్ 39 : 53)***

https://teluguislam.net

దీని ద్వారా తెలిసేదేమిటంటే,

- మనిషికి ప్రార్థన విషయంలో నిరాశ అవసరం లేదు. అంటే తాను పాపాత్ముణ్ణనీ, తన ప్రార్థనను అల్లాహ్ స్వీకరించడనీ భావించరాదు.
- పాపాత్ముల ప్రార్థనలు కూడా స్వీకరించబడ తాయి.
- ప్రతి ఒక్కరూ నేరుగా అల్లాహ్‌నే ప్రార్థించాలి.
- ప్రార్థనలో మధ్యవర్తిత్వం పనికిరాదు.
- అల్లాహ్ తప్ప దాసుల ప్రార్థనలు స్వీకరించే వారు ఎవరూ లేరు.

**పాపాత్ముల్లో ఉత్తములు!**

"ప్రతి వ్యక్తీ పాపాత్ముడే. అయితే తప్పు చేసిన తరువాత పశ్చాత్తాపపడుతూ ఆ తప్పు నుండి మరలి పోయేవారే పాపాత్ము లందరిలో ఉత్తములు" - మహాప్రవక్త (స)



## ప్రార్థన అంటే ఆరాధనే !

ఒకసారి దైవప్రవక్త ముహమ్మద్ (స) తన సహచరులకు ప్రబోధిస్తూ, "ప్రార్థన అంటే ఆరాధనే!" అన్నారు. (తిర్మిజీ, నసాయి)

దైవప్రవక్త (స) మాట మనకు ఆశ్చర్యం కలిగించవచ్చు. ఎందుకంటే, 'ఆరాధన' (ఇబాదత్) అనేది ధర్మంలోకెల్లా అతి గొప్ప అంశం. నమాజు, ఉపవాసాలు, హజ్ యాత్ర, జకాత్ తదితర సకల ఉపాసనలనూ సమీకరించుకున్న అత్యంత ప్రధాన మైన విషయం ఇబాదత్. మరోవైపు 'ప్రార్థన' (దుఆ) అనేది ప్రజల దృష్టిలో చాలా చిన్న విషయం. మనం నిత్యం మనసులో, మాటల్లో అల్లాహ్‌ను కోరు కుంటూ ఉండే పలుకులే ప్రార్థనలు. అలాంటప్పుడు ప్రార్థనకు - ఆరాధనకు పోలికేమిటి? అని

https://teluguislam.net

ఎవరికైనా సందేహం రావచ్చు. మనకు ఆ సందేహం వస్తుందని దైవప్రవక్త ముహమ్మద్ (స) ముందుగానే గ్రహించారు. ప్రార్థన ఆరాధనకు సమానం అన్నది తన సొంత అభిప్రాయం కాదని, భూమ్యాకాశాల సృష్టికర్త అల్లాహ్ స్వయంగా ప్రార్థ నను ఆరాధనగా పేర్కొన్నాడని ఆయన ఘంటా పథంగా చెప్పదలిచారు. అందుకే సంబంధిత ఖుర్‌ఆన్ వాక్యాన్ని పఠించి మరీ తన సహచరుల మనసుల్లో మరే మాత్రం సందేహం మిగలకుండా చేశారు. మహోన్నతమైన ఆ ఖుర్‌ఆన్ వాక్యం ఇదే!

**"మరి మీ ప్రభువు అంటున్నాడు: మీరు నన్నే ప్రార్థించండి (నాకే దుఆ చేయండి). నేను మీ ప్రార్థనలను (దుఆలను) ఆమోదిస్తాను. నా ఆరా ధన (ఇబాదత్) పట్ల గర్వాహంకారం ప్రదర్శించే వారు త్వరలోనే అవమానితులై నరకంలో ప్రవేశిం చటం తథ్యం."** (ఖుర్‌ఆన్ 40 : 60)



# ప్రార్థనలు ఆమోదించబడే వేళలు ఏవో తెలుసుకోండి

దాసుల ప్రార్థనలను అల్లాహ్ ఎల్లవేళలా స్వీకరి స్తూనే ఉంటాడు. అయితే కొన్ని ప్రత్యేక ఘడియల్లో ఆ ప్రార్థనలు మరింత త్వరగా స్వీకరించబడటానికి అవకాశం ఉంటుంది.

- మనిషి చెందే పశ్చాత్తాపం రేయింబవళ్లలో ఎప్పుడైనా స్వీకరించబడుతుంది. (ముస్లిం)
- అజాన్, ఇఖామత్‌ల మధ్య ప్రార్థన స్వీకరించ బడుతుంది. (తిర్మిజీ)
- అజాన్ తర్వాత చేయబడే ప్రార్థన స్వీకరించ బడుతుంది. (ముస్లిం)
- నమాజుకు సారథ్యం వహిస్తున్న వ్యక్తి

https://teluguislam.net

(ఇమాము) సూరె ఫాతిహా పారాయణం చివర్లో "వలద్దాల్లీన్" అన్నప్పుడు దుఆ స్వీకరించ బడుతుంది. (బుఖారి)

+ అల్లాహ్ సన్నిధిలో మోకరిల్లి ఉన్న స్థితిలో చేసే ప్రార్థన స్వీకరించబడుతుంది. (ముస్లిం)

+ నమాజులోని చివరి 'తషహ్హుద్'లోని దరూద్ తర్వాత చేయబడే ప్రార్థన త్వరగా స్వీకరించ బడుతుంది. (బుఖారి - ముస్లిం)

+ ఫర్జ్ నమాజ్ తర్వాత ప్రార్థన స్వీకరించబడు తుంది. (తిర్మిజీ)

+ ఉపన్యాసకుడు (ఖతీబ్) వేదికపైకెక్కి కూర్చున్న ప్పటి నుండి (జుమా) నమాజ్ ముగిసే వరకు మధ్యలోని ఘడియలో దుఆ స్వీకరించబడు తుంది. (హిస్నె హసీన్)

+ జుమా రోజు ప్రార్థన స్వీకరించబడే ఘడియ ఒకటి ఉంది. ఆ సమయంలో చేయబడే ప్రార్థన స్వీకరించబడుతుంది. (బుఖారి)



+ జుమా రోజు రాత్రిపూట ఒక ఘడియ వస్తుంది. ఆ సమయంలో చేసే దుఆ స్వీకరించబడు తుంది. (తిర్మిజీ)

+ ఉపవాస విరమణ (ఇఫ్తార్) సమయంలో చేసే ప్రార్థన త్వరగా స్వీకరించబడుతుంది. (ముస్లిం)

+ రమదాన్ నెలలోని ఘనమైన రేయి (లైలతుల్ ఖద్ర్)లో చేసే ప్రార్థన స్వీకరించబడుతుంది. (తిర్మిజీ)

+ ఖుర్ఆన్ పారాయణం తర్వాత చేసే దుఆ స్వీకరించబడుతుంది. (తిర్మిజీ)

+ రాత్రి ఆఖరి జాము (తహజ్జుద్ సమయం)లో ప్రార్థన స్వీకరించబడుతుంది. ఆ సమయంలో అల్లాహ్ కారుణ్యం మానవుల ప్రార్థనల కోసం ఎదురు చూస్తూ ఉంటుంది. (బుఖారి)

+ అరఫా రోజున (అంటే జుల్ హిజ్జా 9వ తేదిన) చేసే ప్రార్థన స్వీకరించబడుతుంది. (తిర్మిజీ)

https://teluguislam.net

- ఆబ్‌జమ్ జలం సేవించే ముందు ప్రార్థిస్తే ఆ ప్రార్థన స్వీకరించబడుతుంది. (ఇబ్నెమాజా)
- వర్షం కురిసేటప్పుడు చేయబడే ప్రార్థన స్వీకరించబడుతుంది. (హాకిమ్)

**ఎంత శ్రేష్ఠమైన మాట!**

"దైవప్రవక్తా! అన్నింటికన్నా శ్రేష్ఠమైన ఆచరణ ఏది?" అని అడిగాడు ఒక వ్యక్తి. దానికి దైవప్రవక్త (స), "నీ నాలుక దైవనామ స్మరణలో నిమగ్నమై ఉన్నప్పుడు నీవు ఈ లోకాన్ని వీడిపోవటం" అని చెప్పారు.

*(తిర్మిజీ)*



## దుఆలు స్వీకరించబడటం లేదని నిరాశ చెందుతున్నారా?!

**నిశ్చింతగా ఉండండి.**

బహుశా మీ దుఆలు క్రింది మూడు రూపాల్లోని ఏదో ఒక రూపంలో స్వీకరించబడి ఉండవచ్చు.

- ప్రార్థన చేసిన వెంటనే (అంటే ఒక నెలలోనో, ఒక సంవత్సరంలోనో, సమీప కాలంలోనో, సుదీర్ఘ కాలంలోనో ఎప్పుడైనా) అది తప్పక నెరవేరవచ్చు.
- లేక అల్లాహ్ ఆ ప్రార్థనను పరలోక నిధిగా భద్రంగా దాచి ఉంచవచ్చు.
- లేక ఆ ప్రార్థన మూలంగా భవిష్యత్తులో రాబోయే ఆపదను తొలగించాలని నిర్ణయం చేసి ఉండవచ్చు.

https://teluguislam.net

ఏ ముస్లిం అయినా పాపం, బంధు విచ్ఛిత్తి లాంటి దురుద్దేశాలేవీ లేకుండా ప్రార్థన చేస్తే అల్లాహ్ అతని కోసం పై మూడు వాటిల్లో ఏదో ఒకటి తప్పకుండా చేస్తాడని దైవప్రవక్త ముహమ్మద్ (స) తన సహచరులకు ప్రబోధించారు.

అది విని ప్రవక్త సహచరులు ఉత్సాహంతో, "అలాగయితే ఇక నుంచి మేము వీలైనంత ఎక్కువగా ప్రార్థనలు చేస్తాం" అన్నారు. ప్రవక్త (స) కూడా వారిని ప్రోత్సహిస్తూ, "చెయ్యండి, అల్లాహ్ ఖజానాలో ఏ లోటూ లేదు" అన్నారు. (అహ్మద్)

**కనుక మిత్రులారా! ఆలోచిస్తూ కూర్చోకండి!**

**అల్లాహ్‌ను ప్రార్థించండి.**

**అతి ఎక్కువగా ప్రార్థించండి**

**నిత్యం ప్రార్థిస్తూనే ఉండండి.**

**ఎక్కువ ప్రార్థించటం వల్ల లాభమే గాని నష్టం లేదు.**



## మూడు ముఖ్య సూత్రాలు

- **చిత్తశుద్ధి:** ఒక్క అల్లాహ్‌నే ప్రార్థించాలి. వేడుకోలులో వేరెవ్వరికీ భాగం కల్పించరాదు. దివ్య ఖుర్‌ఆన్‌లో ఇలా అనబడింది: మీరు మీ ధర్మాన్ని (ఆరాధనను) అల్లాహ్ కొరకు ప్రత్యేకించుకొని ఆయన్ని వేడుకోండి. *(ఖుర్‌ఆన్ 40 : 65)*
- **ఏకాగ్రత:** పూర్తి ఏకాగ్రతతో, మనసుని అల్లాహ్ మీద లగ్నం చేసుకొని ప్రార్థించాలి. "పరిపూర్ణ విశ్వాసంతో, నమ్మకంతో ప్రార్థించండి. ఏమరుపాటులో, పరధ్యానంలో ఉంటూ చేసేవారి ప్రార్థనలను అల్లాహ్ ఆమోదించడు." (బుఖారి)
- **వినమ్రత, అణకువ:** అల్లాహ్ సన్నిధిలో ప్రార్థించేటప్పుడు వినయ వినమ్రతలు, అణకువ భావాలు ఉట్టిపడాలి. దివ్యఖుర్‌ఆన్ ఇలా

https://teluguislam.net

ప్రబోధిస్తోంది: "మీ ప్రభువును వేడుకోండి, విలపిస్తూనూ, గోప్యంగానూ."

(ఖుర్‌ఆన్ 7 : 55)

**తెలుసా?!**

"ఒకతను ఒంటెపై ఓ ఎడారి గుండా ప్రయాణిస్తున్నాడు. మార్గంమధ్యలో విశ్రాంతి కోసం దిగి కాసేపు నిద్రపోయాడు. అంతలో అతని ప్రయాణ సామగ్రి మోస్తున్న ఒంటె ఎటో వెళ్ళిపోయింది. నిద్ర లేచిన తరువాత అతను దానికోసం ఎంత వెతికినా అది కనపడలేదు. మరోవైపు ఆకలి, దాహంతో అతనికి మృత్యువు కళ్ళ ముందు కనబడుతున్నట్టుంది. జీవితం మీద పూర్తి నిరాశతో ఉన్న సమయంలో అతని వాహనం తిరిగి అతనికి దొరికింది. అతను సంతోషంతో ఉబ్బితబ్బిబ్బయ్యాడు. ఆ ఆనందంలో ఏం మాట్లాడుతున్నాడో తెలీక, "అల్లాహ్! నీవు నా దాసుడివి, నేను నీ ప్రభువును" అనేశాడు.

దాసులు పశ్చాత్తాపం చెందినప్పుడు అల్లాహ్ ఇంత కన్నా ఎక్కువగా సంతోషిస్తాడు తెలుసా! (బుఖారీ)



## ప్రార్థన చేసే విధానం

- ప్రార్థన చేసే వ్యక్తి వుజూ చేసుకొని ఉండటం ఉత్తమం. ప్రార్థన చేసేచోటు కూడా పరిశుభ్రంగా ఉంటే మంచిది.
- చేతులెత్తకుండానయినా ప్రార్థన (దుఆ) చేయవచ్చు (ముస్లిం). కాని చేతులెత్తి ప్రార్థించటం సున్నత్ (బుఖారి).
- ఒకవేళ చేతులు ఎత్తి ప్రార్థిస్తున్నట్లయితే భుజాల వరకు పైకెత్తి దుఆ చేయాలి (తిర్మిజీ)
- దుఆ చేసేటప్పుడు అరచేతులు ముఖం వైపు ఉండాలి. (అబూదావూద్)

కష్టాల్లో ఉన్నప్పుడు తన ప్రార్థన స్వీకరించబడాలని కోరుకునే వ్యక్తి సంతోష సమయాల్లో అతి ఎక్కువగా ప్రార్థనలు చేయాలి. (సునన్ తిర్మిజీ)

https://teluguislam.net

## నాలుగు షరతులు

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ప్రార్థన స్వీకృతికి నాలుగు షరతులు సూచించాడు. అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు:

**పశ్చాత్తాపం చెంది, విశ్వసించి, సత్కార్యాలు చేసి, ఆపై సన్మార్గంపై స్థిరంగా ఉన్నవారిని నేను అమితంగా క్షమిస్తాను.**

***(ఖుర్‌ఆన్ 20 : 82)***

1. మనిషి గతంలో తన వల్ల జరిగిన పాపాలపై మనస్ఫూర్తిగా పశ్చాత్తాపం చెందాలి. క్షమాభిక్షకై వేడుకోవాలి.
2. అల్లాహ్‌ను, ఆయన ప్రవక్తను, దైవగ్రంథాలను, పరలోక దినాన్ని హృదయపూర్వకంగా విశ్వసించాలి.



3. ఖుర్‌ఆన్ మరియు దైవప్రవక్త (స) విధానానికి అనుగుణంగా ఆచరణలను సంస్కరించుకోవాలి.
4. సత్కార్యాల మార్గంలో స్థయిర్యాన్ని, నిలకడను ప్రదర్శించాలి.

**కరుణామయుని పిలుపు**

"ఓ ఆదం పుత్రుడా! నీ పాపాలు ఆకాశపుటంచుల దాకా విస్తరించి ఉన్నా సరే నువ్వు నన్ను క్షమాభిక్షకై వేడుకుంటే నేను నిన్ను క్షమిస్తాను. ఆదం పుత్రుడా! నువ్వు నా దగ్గరికి భూమండలం నిండా పాపాలు తీసుకొచ్చినప్పటికీ నువ్వు 'షిర్క్' (బహుదైవారాధన) చేయకుండా ఉంటే నేను నీకు భూమండలం నిండా క్షమాభిక్షను ప్రసాదిస్తాను." (అహ్మద్, తిర్మిజీ)

https://teluguislam.net

# ప్రార్థన చేయనివారిపై అల్లాహ్ కోపం

- అహంకారం కొద్దీ అల్లాహ్‌ను ప్రార్థించనివారు నరకంలోకి ప్రవేశిస్తారు. అల్లాహ్ సెలవు:

"మీరు నన్నే ప్రార్థించండి. నేను మీ ప్రార్థనలను ఆమోదిస్తాను. నా ఆరాధన (ఇబాదత్) పట్ల గర్వాహంకారాలు ప్రదర్శించేవారు త్వరలోనే అవమానితులై నరకంలో ప్రవేశించటం ఖాయం.

*(ఖుర్ఆన్ 40 : 60)*

- దైవప్రవక్త ముహమ్మద్ (స) ఇలా ప్రవచించారు: "అల్లాహ్‌ను అర్థించని వ్యక్తిని అల్లాహ్ కోపగించుకుంటాడు." (తిర్మిజీ)



# ఈ నియమాలు పాటిస్తున్నారా?!

మీ ప్రార్థనలు సీకరించబడాలంటే ఈ నియమాలను తప్పక పాటించాలి.

- ప్రార్థించే ముందు అల్లాహ్‌ను స్తుతించండి. తరువాత దైవప్రవక్త (స)పై దరూద్ పఠించండి. (తిర్మిజీ)
- అంతకు ముందు మీ వల్ల జరిగిన పాపాలను ప్రార్థనలో ఓసారి గుర్తుకు తెచ్చుకోండి. పశ్చాత్తాపపడండి. మీ వల్ల పాపం జరిగిందని అల్లాహ్ సన్నిధిలో సిగ్గుపడుతూ వినమ్రంగా ఒప్పుకోండి. (అయితే క్రైస్తవుల్లో మాదిరిగా మత గురువుల ముందు మీ పాపాలను బయటపెట్టుకొని అవమానం పాలుకావలసిన అవసరం లేదు. మీ పాపాలు మీ ప్రభువు అల్లాహ్‌కు తప్ప

https://teluguislam.net

మరెవరికీ తెలియవలసిన అవసరం లేదు.) తర్వాత, జరిగిన పాపాలపై నిండు హృదయంతో పశ్చాత్తాపం చెందండి. (హాకిమ్)

- పూర్తి నమ్మకంతో ప్రార్థించండి. (బుఖారి)
- పరిపూర్ణ ఏకాగ్రతతో (అల్లాహ్ యందే మనసును లగ్నం చేసుకొని) ప్రార్థించండి. (పరధ్యానంలో చేయబడిన ప్రార్థన మీకు ఎలాంటి లాభం చేకూర్చదు.) (తిర్మిజీ)
- మీ ప్రార్థన స్వీకరించబడుతుందనే గట్టి నమ్మకం మీకుండాలి. (తిర్మిజీ)
- అల్లాహ్ నుంచి మీరు కోరుకుంటున్న విషయం మీకు చాలా ముఖ్యమైనదయితే ప్రార్థనా వచనా లను మూడేసి సార్లు పలకండి. (ముస్లిం)
- ఇతరుల కోసం ప్రార్థించదలిస్తే, ముందు మీ స్వయం కోసం ప్రార్థించుకొని ఆ తర్వాత వారి కోసం ప్రార్థించండి. (తిర్మిజీ)
- ముందు మీ కోసం ప్రార్థించుకోండి. ఆ తర్వాత



మీ తల్లిదండ్రుల కోసం, సోదరీ సోదరుల కోసం, మొత్తం ముస్లిం సమాజం కోసం ప్రార్థించండి. (ముస్లిం)

- ప్రార్థనను మీ వరకే పరిమితం చేయకుండా పరుల కోసం కూడా ప్రార్థించండి. (బుఖారి)
- సమగ్రమైన ప్రార్థనలు (అంటే పదాలు తక్కువగా ఉండి ఎంతో ఎక్కువ భావం కలిగినటువంటి ప్రార్థనలు చేయండి. ఇందుకోసం దైవప్రవక్త ముహమ్మద్ (స) ద్వారా నిరూపితమైన వేడుకోలు వచనాల ద్వారా ప్రార్థించటం ఎంతో ఉత్తమం. వాటితో ఆ ఉద్దేశమూ నెరవేరుతుంది. ప్రవక్త (స)ను అనుసరించిన పుణ్యమూ దక్కుతుంది.) (అబూ దావూద్)
- మీకు కావలసింది చాలా చిన్న వస్తువు కదా! అని అనుకోకండి. (ఎంత చిన్న అవసరమైనా అంతిమంగా దాన్ని తీర్చేవాడు అల్లాహ్‌యే. కనుక) ప్రతి అవసరం కోసం ఆయన్నే వేడుకోండి. (తిర్మిజీ)

https://teluguislam.net

- ప్రార్థన చివర్లో 'ఆమీన్' పలకటం మర్చిపోకండి. (ముస్లిం)
- చివర్లో కూడా మరో మారు దరూద్ పఠించండి. ఆ తర్వాత అల్లాహ్‌ను ప్రస్తుతిస్తూ ప్రార్థన (దుఆ) ముగించండి. (ముస్లిం)

**'స్వచ్ఛమైన తౌబా' అంటే ఏమిటి?**

ఉబై బిన్ కాబ్ (రజి)ని ఎవరో అడిగారు, 'స్వచ్ఛమైన తౌబా' అంటే ఏమిటి? అని. దానికి కాబ్ ఇలా వివరించారు: "ఈ ప్రశ్నే నేను కూడా దైవప్రవక్త (స)ను అడిగి ఉన్నాను. దైవప్రవక్త (స) ఏం చెప్పారో తెలుసా?! "స్వచ్ఛమైన తౌబా అంటే నీ వల్ల ఏదైనా తప్పు జరిగినప్పుడు నీవు దానిపై పశ్చాత్తాపం చెందాలి. ఆ తరువాత క్షమాభిక్ష కోసం వేడుకోవాలి. భవిష్యత్తులో ఇలాంటి తప్పు - మరెప్పుడూ చేయకుండా ఉండాలి.""



## ఇలా ప్రార్థించుకోవటంలో అభ్యంతరం ఏమీ లేదు

- ఇతరులు కోరితే తమ ప్రార్థనలో వారి పేరును ప్రస్తావించవచ్చు. ఇది అభ్యంతరకర విషయం ఏమీ కాదు. (బుఖారి)
- దైవ తిరస్కారులకు సన్మార్గం లభించాలని కోరుకోవటంలో తప్పేముంది?! అందుకని అలా ప్రార్థించటం ఏమాత్రం అభ్యంతరకరం కాదు. (బుఖారి)
- అల్లాహ్ యొక్క మహోన్నత నామాన్ని (ఇస్మె ఆజంను), ఇంకా అల్లాహ్ యొక్క ఇతర పేర్లను గుణగణాలను ఆధారంగా చేసుకొని ప్రార్థించ

https://teluguislam.net

వచ్చు. పైగా అలా ప్రార్థించటం ఉత్తమంగానే భావించబడుతుంది. (తిర్మిజీ)

* గతంలో చేసిన మంచి పనుల్ని గుర్తుకు తెచ్చుకుంటూ ప్రార్థించవచ్చు. (బుఖారి)
* మనతో పాటు బ్రతికి వున్న పుణ్యాత్ముల చేత ప్రార్థన చేయించటం మంచి పనే! (బుఖారి)
* దైవవిరోధులకు శాపనార్థాలు పెట్టవచ్చు. వారందుకు తగినవారే! (బుఖారి)

**3000 యేండ్ల తర్వాత సాకారమైన ఒక ప్రార్థన!**

"మా ప్రభూ! ప్రజల కోసం ఒక ప్రవక్తను స్వయంగా వారిలో నుంచే ప్రభవింపజెయ్యి" అని ఇబ్రాహీమ్, ఇస్మాయీల్ ప్రవక్తలిరువురూ చేసిన ప్రార్థన 3000 యేండ్ల అనంతరం మక్కా నగరంలో సాకారమయింది, అంతిమ దైవ ప్రవక్త ముహమ్మద్ (స) రూపంలో!



## 'పశ్చాత్తాపం' 'క్షమాభిక్ష' ప్రతి వేడుకోలులోనూ కీలకం కావాలి

ప్రతి వేడుకోలులోనూ గత పాపాలకుగాను పశ్చాత్తాపం చెందుతూ, క్షమాభిక్ష కోసం అల్లాహ్‌ను వేడుకుంటూ ఉండాలి.

"క్షమాపణకై మీ ప్రభువును వేడుకోండి. నిశ్చయంగా ఆయన అమితంగా క్షమించేవాడు."

*(ఖుర్‌ఆన్ 71 : 10)*

నీవు నీప్రభువు స్తోత్రంతో సహా ఆయన పవిత్రతను కొనియాడుతూ ఉండు. మన్నింపుకై ఆయన్ని ప్రార్థించు. నిస్సందేహంగా ఆయన మహా గొప్పగా పశ్చాత్తాపాన్ని ఆమోదించేవాడు. *(ఖుర్‌ఆన్ 110 : 3)*

https://teluguislam.net

"ఓ విశ్వాసులారా! అల్లాహ్ వైపు పశ్చాత్తాపంతో మరలండి – నిష్కల్మషమైన పశ్చాత్తాపభావంతో! మీ ప్రభువు మీ పాపాలను మీ నుండి దూరం చేస్తాడు. క్రింద సెలయేళ్లు ప్రవహించే (స్వర్గ) వనాలలో మీకు ప్రవేశం కల్పిస్తాడు." (ఖుర్ఆన్ 66 : 8)

దైవప్రవక్త (స) ఇలా అంటూ ఉండేవారు: "అల్లాహ్ సాక్షి! నేను రోజుకు 70 కంటే ఎక్కువ సార్లు అల్లాహ్‌ను క్షమాపణకై వేడుకుంటాను. ఆయన సన్నిధిలో పశ్చాత్తాపపడతాను." (సహీహ్ బుఖారి)

ఆయన ఇంకా అన్నారు:

ఎవరైతే క్షమాభిక్ష వేడుకోవటాన్ని నిత్యకృత్యంగా చేసుకుంటాడో అల్లాహ్ అతని కోసం అన్ని రకాల ఇరకాటాల నుంచి బయటపడే మార్గాలను సృష్టిస్తాడు. అన్ని రకాల దుఃఖాల నుంచి విముక్తిని ప్రసాదిస్తాడు. అతను ఊహించని చోటు నుంచి అతనికి ఉపాధిని ప్రసాదిస్తాడు. (సునన్ అబూదావూద్)



ఎవరి కర్మల పత్రంలోనైతే అత్యధికంగా క్షమాభిక్ష కోసం వేడుకున్నట్లు గుర్తించబడుతుందో అతను ధన్యజీవి, మహా అదృష్టవంతుడు.

(సునన్ ఇబ్నెమాజా, నసాయి)

ఎవరో ఒక వ్యక్తి హసన్ బస్రీ (రహ్మాలై) దగ్గరకు వచ్చి కరువు కాటకాల గురించి బాధతో చెప్పుకోగా 'ప్రభువును క్షమాపణ కోరుకోండి' అని ఆయన ఉపదేశించారు. మరొక వ్యక్తి వచ్చి దారిద్ర్యం గురించి ఫిర్యాదు చేసుకున్నాడు. అతనికి కూడా "క్షమాభిక్షకై అల్లాహ్‌ను వేడుకోండి" అని ఆయన బోధపరచారు. వేరొక వ్యక్తి వచ్చి తన తోట ఎండిపోయిందని వాపోయాడు. ఆయన అతనికి కూడా అదే సలహా ఇచ్చారు. ఇంకొక వ్యక్తి కూడా వచ్చి తనకు సంతానప్రాప్తి లేదని చెప్పుకోగా, అతనికి కూడా ఆయన అదే చికిత్స ప్రతిపాదించారు. తమరు ప్రతి ఒక్కరికీ ఒకే ఇస్తిగ్ఫార్ మందు (క్షమాభిక్ష మందు) ఇస్తున్నారేమిటీ అని ఎవరో

https://teluguislam.net

ప్రశ్నిస్తే, అప్పుడాయన ఇలా అన్నారు:"ఈ సమస్య లన్నింటికీ అల్లాహ్ చూపిన పరిష్కారం ఇదే"

(అహ్సనుల్ బయాన్ నుంచి)

**సాఫల్యం కోసం ఓ దైవప్రవక్త ప్రార్థన!**

ఈజిప్టురాణి దైవప్రవక్త యూసుఫ్ (అ) అందానికి ముగ్ధురాలై ఆయన్ను పెద్ద ఉపద్రవానికి గురి చేయటానికి ప్రయత్నించింది. తాను చెప్పినట్లు వినకపోతే జైల్లో పెట్టిస్తానని బెదిరించింది. అప్పుడు ఆయన అల్లాహ్‌ను ఇలా ప్రార్థించారు:

"నా ప్రభూ! వారు కోరే పనిని చెయ్యటం కంటే, జైలే నాకు ఇష్టం. నీవు గనక వారి జిత్తుల నుండి నన్ను తప్పించకపోతే నేను వారి వలలో చిక్కుకు పోతాను. అజ్ఞానులలో కలసిపోతాను."

***(ఖుర్ఆన్ 12 : 33)***

యూసుఫ్ (అలైహి) ప్రార్థనను అల్లాహ్ స్వీకరిం చాడు. ఆ స్త్రీ జిత్తుల నుండి ఆయన్ను రక్షించాడు.



# విధిరాతను మార్చగలిగేది ప్రార్థన ఒక్కటే!★

"ఒక్క ప్రార్థన తప్ప మరేదీ విధిరాతను మార్చ జాలదు" అన్న దైవప్రవక్త (స) ప్రవచనంలో ఎలాంటి సందేహం లేదు. అల్లాహ్ తలచుకుంటే తాను రాసిన ఒకరి తలరాతను మార్చగలడు. దైవప్రవక్త తన జీవిత కాలంలో చేసిన కొన్ని ప్రార్థనలే అందుకు సజీవ నిదర్శనాలు. ఖునూత్ ప్రార్థనలో ఆయన, "వ ఖినీ షర్ర మా ఖదైత్" (ఓ అల్లాహ్! నీవు తలపెట్టిన కీడు నుంచి నన్ను కాపాడు) అని ప్రార్థించేవారు. మరో సందర్భంలో ఆయన, "ఓ అల్లాహ్! కీడును కలిగించే నిర్ణయాల నుంచి నేను నీ శరణు వేడు తున్నాను" అనే పదాలతో ప్రార్థించారు. (బుఖారి,

https://teluguislam.net

ముస్లిం). దీని ద్వారా తెలిసేదేమిటంటే దాసులు కడు వినమ్రంగా వేడుకున్నప్పుడు అల్లాహ్ కూడా తన నిర్ణయాలను స్వల్పంగా మార్చుకుంటాడు. అయితే ఆ విషయం కూడా ఆ అనంత జ్ఞానికి ముందుగానే తెలిసి ఉంటుంది. అంటే, ప్రార్థన వల్ల విధిలో మార్పు కూడా విధిరాతలో అంతర్భాగమే!

**★గాల్లో దీపం వెలిగించి.....**

గాల్లో దీపం వెలిగించి ఇక దేవుడిదే భారం అంటే ఏమవుతుంది? ప్రార్థించి ఇక మొత్తం అల్లాహ్‌దే భారమని చెప్పి నిశ్చేష్టులై కూర్చుంటే ఎలా? ప్రార్థించటంతోపాటు దాని కోసం పాటు కూడా పడాలి కదా! ఇది కార్యకారక ప్రపంచం. ఇక్కడ ప్రతిదీ శ్రమ, పనితోనే ముడిపడి ఉంటుంది. మరి ఈ నియమం కూడా అల్లాహ్ పెట్టినదే సుమా! అందుకని మనం అల్లాహ్ నియమాలను గౌరవించే వారం అయినప్పుడు, ప్రార్థనతోపాటు అందుకు అవసరమైన సాధనాలను కూడా ఆశ్రయించాలి. ఒట్టి



ప్రార్థనపై ఆధారపడకూడదు. అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు:

**“ప్రతి మనిషి దేనికోసం పాటుపడతాడో అది మాత్రమే అతనికి లభిస్తుంది.”**

(ఖుర్ఆన్ 53 : 39)

ఒక వ్యక్తి దైవప్రవక్త (స) వద్దకు వచ్చి, “దైవప్రవక్తా! నేను నా ఒంటెను కట్టేసి అల్లాహ్‌పై భారం వేయాలా? లేక దాన్ని కట్టేయకుండా అలాగే వదిలేసి అల్లాహ్‌పై భారం మోపాలా?” అని అడిగాడు. అందుకాయన, “ముందు దాన్ని కట్టేసి ఆ తర్వాత అల్లాహ్‌పై భారం వేయి” అన్నారు.

(సునన్ తిర్మిజీ)

**ప్రార్థనలేని జీవితం, నిరాయుధ పోరాటమే**

జీవితంలో ప్రార్థనలు చేయనివాడు భీకరయుద్ధంలో నిరాయుధుడిగా పోరాడాలని ఉవ్విళ్లూరుతున్నాడు!

https://teluguislam.net

## ప్రార్థనలో ఈ పదాలు వాడితే మంచి ఫలితం ఉంటుంది

❒ "అల్లాహ్ మహోన్నత నామం" (ఇస్మె ఆజమ్) ఆధారంగా ప్రార్థిస్తే ఆ ప్రార్థన ఎంతో శక్తివంతమైనదవుతుంది.

అదెలాగో చూద్దాం:

ఒక వ్యక్తి ఈ విధంగా ప్రార్థిస్తుండగా దైవప్రవక్త (స) విన్నారు:

**"అల్లాహుమ్మ! ఇన్నీ అస్అలుక బి అన్నక అంతల్లాహు, లా ఇలాహ ఇల్లా అంతల్ అహదుస్సమదుల్లజీ లమ్ యలిద్, వలమ్ యూలద్, వలమ్ యకుల్లహూ కుఫువన్ అహద్."**



(అనువాదం: ఓ అల్లాహ్! అల్లాహ్‌వు నీవే. కనుకనే నేను నిన్ను అర్థిస్తున్నాను. నీవు తప్ప మరో అరాధ్యుడు లేనే లేడు. అవసరాలు, అక్కరలు లాంటి లోపాలు లేనివాడవు నీవు. నీకు సంతానం లేదు. నీవు కూడా ఎవరి సంతానమూ కావు. నీకు సరిసమానులు ఎవరూ లేరు – అటువంటి మహోన్నత అస్తిత్వం నీది.)

ఈ ప్రార్థన విన్నంతనే దైవప్రవక్త (స) పులకించిపోయారు. "ఈ వ్యక్తి అల్లాహ్ యొక్క మహోన్నత నామాన్ని (ఇస్మె ఆజంను) ఆధారంగా ప్రార్థించాడు. ఆ మహోన్నత నామం ఆధారంగా అడిగితే అల్లాహ్ తప్పకుండా ఇస్తాడు. దాని ఆధారంగా చేయబడిన ప్రార్థనను తప్పకుండా ఆమోదిస్తాడు" అని ఆయన తన సహచరులకు చెప్పారు.

(ఇబ్నెమాజా – సహీహ్)

❒ ఏ ముస్లిం అయినా **"లా ఇలాహ ఇల్లా అంత**

https://teluguislam.net

సుబ్‌హానక ఇన్నీ కుంతు మినజ్జ్వాలిమీన్" (ఓ అల్లాహ్! నీవు తప్ప మరో ఆరాధ్యుడు లేనే లేడు. సృష్టిరాశులు కలిగివుండే సకల లోపాల నుంచి అతి పవిత్రమైన అస్తిత్వం నీది. నిశ్చయంగా నేను దుర్మార్గానికి పాల్పడినవాణ్ణి) అనే మాటతో దుఆ చేస్తే, అల్లాహ్ తప్పకుండా అతని మొర ఆలకిస్తాడు. (అహ్మద్, తిర్మిజీ – సహీహ్)

- ఎవరైనా రాత్రిపూట మేల్కొని –

"లా ఇలాహ ఇల్లల్లాహు వహ్‌దహూ లా షరీక లహూ లహుల్ ముల్కు వలహుల్ హమ్దు వహువ అలా కుల్లి షైయిన్ ఖదీర్. వ సుబ్‌హానల్లాహి వల్ హమ్దు లిల్లాహి వలా ఇలాహ ఇల్లల్లాహు వల్లాహు అక్బర్ వలా హౌల వలా ఖువ్వత ఇల్లా బిల్లాహ్"

(అనువాదం: అల్లాహ్ తప్ప మరో ఆరాధ్యుడు లేనేలేడు. ఆయన ఒక్కడే. ఆయనకు భాగస్వాములెవరూ లేరు. విశ్వరాజ్యాధికారం



ఆయనదే. స్తోత్రం ఆయనకే. ఆయన ప్రతి వస్తువుపై అధికారం కలవాడు. సృష్టిరాశులు కలిగివుండే సకల లోపాల నుంచి అతి పవిత్రమైన అస్తిత్వమే అల్లాహ్. సకల స్తోత్రాలు అల్లాహ్‌కే. అల్లాహ్ తప్ప మరో ఆరాధ్యుడు లేడు. అల్లాహ్ అందరికంటే గొప్పవాడు. అల్లాహ్ ప్రసాదిస్తే తప్ప మంచి పనులు చేసే శక్తి, చెడు పనుల నుంచి తమను కాపాడుకునే సామర్థ్యం ఎవరికీ ప్రాప్తించవు.) అని ప్రార్థించిన తరువాత, "నా ప్రభూ! నన్ను క్షమించు" అని అంటే, లేక మరేదైనా దుఆ చేస్తే, అతని ఆ దుఆ తప్పక స్వీకరించబడుతుంది. ఒకవేళ అతను వుజూ చేసుకొని నమాజ్ చేస్తే అతని నమాజ్ కూడా స్వీకరించబడుతుంది. (బుఖారి)

- ప్రార్థనలో –

"యా జల్ జలాలి వల్ ఇక్రామ్! యా హయ్యు! యా ఖయ్యూమ్!"

https://teluguislam.net

(అనువాదం:ఓ గొప్పదనం, గౌరవాలు కలవాడా! ఓ సజీవుడా! ఓ సకల సృష్టికి ఆధార భూతుడా!) అని తప్పక చెప్పండి. ఎందుకంటే దైవప్రవక్త ముహమ్మద్ (స) అలా చేయమని తన అనుచరులకు ఆజ్ఞాపించి ఉన్నారు. (తిర్మిజీ)

**ఇస్లాంతో సరికొత్త జీవితం ఆరంభం!**

ఒక ముసలివాడు: "దైవప్రవక్తా! నా జీవితమంతా పాపాల్లో గడిచింది. ఈ నేలపై ఎంతమంది ఉన్నారో అంతమందికీ నా పాపాలు పంచిపెడితే అందరూ మునిగిపోతారు. మరి నా పశ్చాత్తాపం స్వీకరించబడే అవకాశాలున్నాయా?" దైవప్రవక్త: "నువ్వు ఇస్లాం స్వీకరించావా?" ఆ ముసలివాడు: "ఈ క్షణమే స్వీకరిస్తున్నాను!" దైవప్రవక్త: "మరయితే నిశ్చింతగా వెళ్ళిపో. అల్లాహ్ నీ పాపాలను క్షమిస్తాడు. పైగా వాటిని పుణ్య కార్యాలుగా మారుస్తాడు" ముసలివాడు ( ఆశ్చర్యంగా!): "నా పాపాలు, నేరాలన్నీ సమసిపోతాయా?" దైవప్రవక్త: "అవును! నీ పాపాలు, నేరాలన్నీ సమసిపోతాయి" (ఇబ్నె కసీర్)



## జాగ్రత్త!
## ప్రార్థనలో ఈ పనులు చేయకండి

- మీ ప్రార్థనలో ఏ ప్రవక్తనూ, మరే వలీనీ, పుణ్యాత్ముణ్ణీ అల్లాహ్‌కు భాగస్వామిగా చేయకండి. అలా చేస్తే మీ ప్రార్థన స్వీకరించబడదు. పైగా అలా చేసేవారు "బహుదైవారాధన" (షిర్క్) చేసిన పాపానికిగాను నరక శిక్షకు గురౌతారు. (బుఖారి)
- మంచి మంచి పదాలను కూర్చి కృత్రిమంగా ప్రార్థించకండి. అంటే అల్లికైన పదజాలంతో కవితా ధోరణిలో ప్రార్థించకూడదు (బుఖారి). మీ బాధ, మీ ఆవేదన, మీ స్తుతి, సంతోషం అత్యంత సహజంగా మీ అంతరంగం నుంచి ఉప్పొంగి రావాలి.

https://teluguislam.net

★ దుఆలో అతిగా వ్యవహరించకండి. వ్యర్థ విషయాల జోలికి పోకండి. అంటే అనవసరమైన విషయాలు ప్రస్తావించకండి. ఉదా:- స్వర్గం ప్రసాదించమని ప్రార్థించండి చాలు. అంతేకాని స్వర్గంలో భవనాలు మొదలగునవి కావాలని అర్థించనవసరం లేదు.

★ "ఓ అల్లాహ్! నీకిష్టముంటే ఇవ్వు, లేకుంటే లేదు" అని అనకండి. అల్లాహ్ ఇవ్వదలచుకున్న దాన్ని అడ్డుకునే వారెవరూ లేరు.

★ ప్రార్థన స్వీకృతి విషయంలో తొందరపడకండి. "నేనెంతో కాలం నుంచి ప్రార్థిస్తున్నాను. ఇప్పటి వరకు నా ప్రార్థన ఏదీ స్వీకరించబడ లేదు" అని అనకండి. (బుఖారి - ముస్లిం)

★ తమ పాపాలకు ఇహలోకంలోనే శిక్ష విధించమని కోరుకోకండి. (ముస్లిం)

★ తాము, తమ పిల్లలు, తమ సిరిసంపదలు నాశనమయి పోవాలని ప్రార్థించకండి. (అబూ దావూద్)



★ చావు ఇవ్వమని ప్రార్థించకండి. మరీ అంత పెద్ద ఆపద వచ్చిపడి (ఇక మరణమే మీకు శరణ్యమనిపిస్తే) ఈ విధంగా ప్రార్థించాలని దైవప్రవక్త ముహమ్మద్ (స) మనకు సూచించారు: **"అల్లాహుమ్మ అహ్యినీ మా కానతిల్ హయాతు ఖైరన్ లీ. వతవఫ్ఫనీ ఇజా కానతిల్ వఫాతు ఖైరన్ లీ."** (అనువాదం: ఓ అల్లాహ్! జీవితం నా కొరకు శ్రేయస్కరం అయినంత కాలం నన్ను సజీవంగా ఉంచు. ఒకవేళ మరణమే నా పాలిట మేలైనదయితే అప్పుడు నాకు మరణాన్ని ప్రసాదించు.) (బుఖారి)

★ పాపాన్ని, బంధు విచ్ఛిత్తిని కోరుకుంటూ ప్రార్థించరాదు. (ముస్లిం)

★ దైవప్రవక్త ముహమ్మద్ (స) ద్వారా రూఢీ కాని ప్రార్థనా వచనాలను సున్నత్‌గానో, షరీఅత్‌లో అంతర్భాగంగానో భావించి ప్రార్థించరాదు.

https://teluguislam.net

పైగా అలా చేయటం ఘోరపాపంగా పరిగణించబడుతుంది.

**గమనిక :-**

దైవప్రవక్త (స) వారి ప్రార్థనల పట్ల సరైన అవగాహన లేని అమాయకులు కొందరు ఇటువంటి మరెన్నో దుఆలను సున్నత్‌గా భావించి ఆచరిస్తూ ఉంటారు. కాని నిజానికి సున్నత్‌లో ఎక్కడా అలాంటి పదాలు ఉండవు. అల్లాహ్ మనందరికి సద్బుద్ధిని ప్రసాదించుగాక!

**దైవప్రవక్త అయ్యూబ్ ప్రార్థన**

అయ్యూబ్ (అలైహి) సుదీర్ఘకాలంపాటు వ్యాధిగ్రస్తులై ఉండిన తరువాత అల్లాహ్‌ను ఈ విధంగా ప్రార్థించారు: "నాకు వ్యాధి సోకింది. నీవు కరుణామయులలోకెల్లా గొప్ప కరుణామయుడవు." *(అల్-అంబియా: 83)* అల్లాహ్ అయ్యూబ్ (అలైహి) మొరను ఆలకించి ఆయనకు ఆరోగ్య భాగ్యాన్ని ప్రసాదించాడు.



## ఎవరికీ శాపనార్థాలు పెట్టకండి

- శాపనార్థాలు పెట్టటం సత్యవంతులకు ఏమాత్రం శోభించదు (ముస్లిం). కనుక మంచి ప్రార్థనలు చేయండి గాని ఎవరికీ శాపనార్థాలు పెట్టకండి.
- చీటికి మాటికీ శాపనార్థాలు పెట్టేవారు ప్రళయ దినాన సిఫారసుదారులు, సాక్షులు కాలేరు సుమా! జాగ్రత్త! (ముస్లిం)
- మీరు, మీ పిల్లలు, మీ సేవకులు, మీ సిరిసంపదలు నాశనం కావాలని ప్రార్థించకండి. ప్రార్థనలు స్వీకరించబడే వేళల్లో మీరు ఈ విధంగా శాపనార్థాలు పెడితే అవి అల్లాహ్ సన్నిధిలో నిజంగా ఆమోదించబడే ప్రమాదముంది. (అబూ దావూద్ - సహీహ్)
- తమ పాపాలకు ఇహలోకంలోనే శిక్ష విధించమని కోరుకోకండి. (ముస్లిం)

https://teluguislam.net

* తోటి విశ్వాసి (ముస్లిం)ని శపించకండి. ఎందుకంటే ఒక విశ్వాసిని శపించటం అతన్ని హత్య చేయటంతో సమానం. (బుఖారి - ముస్లిం)
* ఒక మనిషి తోటి మనిషిని శపించినప్పుడు ఆ శాపం ఆకాశానికి ఎక్కుతుంది. కాని అది లోపలికి రాకుండా ఆకాశ ద్వారాలు మూయబడతాయి. దాంతో అది తిరిగి భూమి మీదకు దిగివస్తుంది. కాని భూమి ద్వారాలు కూడా అది రాకుండా మూయబడతాయి. తర్వాత కుడి ఎడమల వైపు వెళ్ళటానికి ప్రయత్నిస్తుంది. చివరికి ఎటూ వెళ్ళలేక శపించబడినవాని దగ్గరికి వెళుతుంది. అతను గనక ఆ శాపానికి అర్హుడైతే (అది అతనికి తగులుతుంది) లేదా తిరిగి శపించినవాని దగ్గరికే అది వెళ్ళిపోతుంది. (అబూదావూద్)
* మనుషులకే కాదు, జంతువులకు కూడా శాపనార్థాలు పెట్టరాదు. (ముస్లిం)



## ఫలించిన పశ్చాత్తాపం!

ఒకతను తొంభై తొమ్మిది హత్యలు చేసిన తరువాత, “ఇప్పుడు నేను పశ్చాత్తాపపడితే నా పశ్చాత్తాపాన్ని అల్లాహ్ స్వీకరిస్తాడా?” అని ఒక పండితుణ్ణి అడిగాడు. “స్వీకరించడు” అని అన్నాడా పండితుడు. ఆ హంతకుడికి కోపం వచ్చి అతన్ని కూడా చంపేశాడు. తరువాత ఇంకో వ్యక్తిని అడగ్గా అతను, “ తప్పకుండా స్వీకరిస్తాడు. అయితే, దాని కోసం నీవు ఫలానా చోటుకి వెళ్ళాలి” అని చెప్పాడు. అప్పుడా హంతకుడు ఆ వ్యక్తి చెప్పిన ప్రాంతానికి ప్రయాణమై మార్గ మధ్యంలోనే చనిపోయాడు. స్వర్గ, నరక దూతలు అతని విషయంలో విభేదించుకోసాగారు. అతనున్న చోటుకి ఇరు ప్రాంతాలకు మధ్య ఎంత దూరముందో కొలచి నిర్ణయం తీసుకోవాలని అల్లాహ్ తీర్మానించాడు. దూరాన్ని కొలవగా అల్లాహ్ కృప వల్ల అతను బయలుదేరిన సజ్జనుల ప్రాంతమే ఒక జానెడు దగ్గరగా ఉన్నట్లు తేలింది. దాంతో అతనికి క్షమాభిక్ష లభించింది.” (బుఖారీ, ముస్లిం)

https://teluguislam.net

## ప్రార్థనలు స్వీకరించబడే సౌభాగ్యవంతులు వీరు

- జాగ్రత్త సుమా! ఎవరి మీదా దౌర్జన్యం చేయకండి. దౌర్జన్యానికి గురైన వ్యక్తి దైవతిరస్కారి అయినా, దైవ అవిధేయుడైనా సరే దౌర్జన్యకారునికి అతను పెట్టే శాపనార్థం అల్లాహ్ సమక్షంలో తప్పక ఆమోదించబడుతుంది (ఇబ్నె మాజా). బాధితుని నోటి నుండి వెలువడే ప్రార్థన అంతరిక్షాన్ని, సప్తాకాశాలనూ చీల్చుకుంటూ దైవసన్నిధికి వెళ్ళి బాధితునికి సహాయం అందేలా చేస్తుంది.
- న్యాయంగా పరిపాలించే పరిపాలకుని ప్రార్థన స్వీకరించబడుతుంది. (బుఖారి – ముస్లిం)



- ప్రయాణికుని ప్రార్థన స్వీకరించబడుతుంది. (ఇబ్నెమాజా)
- తండ్రి తన సంతానానికి ఇచ్చే దీవెనలు ఆమోదించబడతాయి. (అలాగే మనసు నొచ్చుకున్న తండ్రి తన సంతానానికి పెట్టే శాపనార్థాలూ అంగీకరించబడవచ్చు. కనుక పిల్లలూ! జాగ్రత్తగా ఉండండి. తల్లిదండ్రుల మనసు నొప్పించకండి.)
- హజ్, ఉమ్రా యాత్రలకు వెళ్తున్నవారి ప్రార్థనలు కూడా స్వీకరించబడతాయి. (ఇబ్నెమాజా)
- సదాచార సంపన్నులైన సంతానానికి తల్లిదండ్రులు ఇచ్చే దీవెనలు తొందరగా స్వీకారం పొందుతాయి. (అహ్మద్)
- అలాగే సదాచార సంపన్నులైన సంతానం తమ తల్లిదండ్రుల కోసం చేసే ప్రార్థనలు కూడా త్వరగా స్వీకరించబడతాయి. (అహ్మద్)

https://teluguislam.net

- ఒక వ్యక్తి కోసం అతని పరోక్షంలో చేయబడిన ప్రార్థన త్వరగా స్వీకరించబడుతుంది. (బైహఖీ)
- ఉపవాసి ప్రార్థన త్వరగా స్వీకరించబడుతుంది. (బైహఖీ)
- వ్యాధిగ్రస్తుని దుఆ తొందరగా ఆమోదించబడుతుంది. (బైహఖీ)
- యుద్ధ రంగంలో ఉండి అల్లాహ్ విరోధులతో పోరాడుతున్న యోధుని ప్రార్థనకు ప్రాముఖ్యత ఉంది. అది త్వరగా స్వీకరించబడుతుంది. (ఇబ్నెమాజా)

**అవసరం ఏదైనా ఆయన్నే అడగండి!**

దైవప్రవక్త (స) ప్రబోధనం: మీలో ప్రతి ఒక్కరూ తన అవసరాలన్నింటినీ తన ప్రభువునే అర్థించాలి. ఆఖరికి చెప్పు పట్టీ తెగిపోయినా, అది కూడా అల్లాహ్‌నే అడగాలి. (తిర్మిజీ-హసన్)



## ఈ లోపాలు ఉన్నవారు ప్రార్థన స్వీకారానికి అనర్హులు

గమనిక: –

ఈ శీర్షికను చదివి ఎవరూ నిరాశకు లోను కారాదు. పాఠకులు దీనిని సకారాత్మకంగా తీసుకో గలరని మేము ఆశిస్తున్నాం. తమలో ఈ క్రింది లోపాలు ఉన్నాయి కనుక, ఇక తాము ఎంత ప్రార్థించినా లాభం లేదనుకోవటం సరికాదు. అలాంటివారు ఇంకా ఎక్కువగా ప్రార్థించాలి. తమ పాపాలపై పశ్చాత్తాపపడాలి. దైవసన్నిధిలో సిగ్గుతో కుంచించుకుపోవాలి. పరమ ప్రభువు అల్లాహ్‌ను అత్యంత దీనంగా వేడుకోవాలి. ప్రార్థనా స్వీకృతి ద్వారాలను మళ్ళీ తెరిపించగల శక్తి స్వచ్ఛమైన పశ్చాత్తాపానికి మాత్రమే ఉందన్న సంగతిని మరువరాదు.

https://teluguislam.net

✱ అక్రమ (హరామ్) సంపాదన తినేవాడి ప్రార్ధన స్వీకరించబడదు. అక్రమార్జితాన్ని భుజించే వ్యక్తి కాబా గృహంలోకి వెళ్ళి ప్రార్థించినా అతని ప్రార్ధన ఆమోదించబడదు. (ముస్లిం)

✱ చెడుని, బంధుత్వ తెగత్రెంపుల్నీ కోరుకుంటూ చేసే ప్రార్ధనకు స్వీకార యోగ్యంలేదు. (అహ్మద్)

✱ పరధ్యానంలో చేసే ప్రార్ధనల వల్ల ఒరిగేదేమీ లేదు. (తిర్మిజీ)

✱ ఒక వ్యభిచారి ఆ పాపాన్ని వదలిపెట్టి పశ్చాత్తాపం చెందనంత వరకూ అతని ప్రార్ధనకు స్వీకారం లేదు. (తబ్రానీ)

✱ దౌర్జన్యంగా పన్నులు వసూలు చేసేవాడి ప్రార్ధన స్వీకారం కాదు. (తబ్రానీ)

✱ మంచిని ఆజ్ఞాపిస్తూ, చెడును నిర్మూలించే బాధ్యతను నిర్వర్తించనివారు ఎంత మొత్తుకున్నా లాభం లేదు. వారి ప్రార్ధనలు వృధాయే! (తిర్మిజీ)



## పుణ్యక్షేత్ర సందర్శనకు వెళ్తున్నారా?!

**(అయితే ఈ శీర్షిక మీ కోసమే)**

మనిషి ప్రపంచంలోని ఏ మూలలో ఉండి ప్రార్ధన చేసినా అల్లాహ్ దాన్ని ఆమోదిస్తాడన్న విషయంలో ఏ మాత్రం సందేహం లేదు. అయితే కొన్ని ప్రత్యేక సందర్భాల్లో మనుషుల ప్రార్ధనలు మరింత ప్రాముఖ్యతను సంతరించుకుంటాయి. ఆ ప్రార్ధనలు త్వరగా స్వీకరించబడటానికి అవకాశం ఉంటుంది. అలాంటి కొన్ని ప్రదేశాలు ఇక్కడ పేర్కొనబడుతున్నాయి. హజ్, ఉమ్రా యాత్రలకు వెళ్ళేవారు ఈ సౌకర్యం ద్వారా ప్రయోజనం పొందగలరు.

✱ కాబా గృహం లోపల– (ముస్లిం)

https://teluguislam.net

* రుక్నె యమానీకు మఖామె ఇబ్రాహీంకు మధ్య నున్న 'ముల్తజిమ్' వద్ద – (తబ్రానీ)
* జమ్‌జమ్ బావి దగ్గర – (దారె ఖుత్నీ)
* సఫా, మర్వా ప్రదేశాల్లో – (ముస్లిం, అబూ దావూద్)
* సయీ చేసే ప్రదేశంలో – (ముస్లిం)
* మఖామె ఇబ్రాహీం వద్ద – (ఇదతుల్ హిస్నిల్ హసీన్)
* అరఫాత్ మైదానంలో – (ముస్లిం)
* మష్‌అరె హరాం లేక ముజ్దలిఫా వద్ద–(ముస్లిం)

**ప్రార్థన వల్ల స్వర్గ స్థానాల్లో ఉన్నతి**

అల్లాహ్ ఒకతనికి స్వర్గంలో పదోన్నతి కల్పిస్తాడు. ఆ వ్యక్తి, "ప్రభూ! నాకు పదోన్నతి ఎలా కలిగింది?" అని అడుగుతాడు ఆశ్చర్యపోతూ. "నీ సంతానం నీ మన్నింపు కోసం ప్రార్థించడం వల్ల కలిగింది"అని అల్లాహ్ అతనికి చెబుతాడు. (అహ్మద్-సహీహ్)



## కొన్ని సమగ్రమైన ప్రార్థనలు

**ఇహపరాల సాఫల్యం కోరుతూ చేసే ప్రార్థన**

**"రబ్బనా ఆతినా ఫిద్దున్‌యా హసనతన్ వఫిల్ ఆఖిరతి హసనతన్ వఖినా అజాబన్నార్."**

ప్రభూ! మాకు ఇహలోకంలోనూ, పరలోకంలోనూ మంచిని ప్రసాదించు. ఇంకా మమ్మల్ని అగ్ని శిక్ష నుండి రక్షించు. (ఖుర్‌ఆన్ 2 : 201)

**ఇహపరాల మంచిని కోరుకుంటూ చేసే ప్రార్థన**

**"అల్లాహుమ్మ అస్లిహ్‌లీ దీనియల్లజీ హువ ఇస్మతు అమ్రీ వ అస్లిహ్‌లీ దున్‌యాయల్లతీ ఫీహా మఆషీ వ అస్లిహ్‌లీ ఆఖిరతియల్లతీ ఫీహా మఆదీ వజ్‌అలిల్ హయాత జియాదతన్‌లీ ఫీ కుల్లి ఖైరిన్ వజ్‌అలిల్ మౌత రాహతన్ లీ మిన్ కుల్లి షర్రిన్."**

https://teluguislam.net

అల్లాహ్! నా ధర్మాన్ని సంస్కరించు, నా అంతిమ పర్యవసానాన్ని రక్షించేది అదే. నా ప్రాపంచిక వ్యవహారాన్ని చక్కబెట్టు, ఎందుకంటే అందులో నా జీవనోపాధి ఉంది. అల్లాహ్! నా పరలోక జీవితాన్ని చక్కదిద్దు. మరణానంతరం నేను తిరిగి అక్కడికే వెళ్ళవలసి ఉంది. నా పుణ్య కార్యాలు పెరిగి పోయేందుకు అనువుగా నా జీవితాన్ని తీర్చిదిద్దు. అన్ని రకాల చెడుల నుండి కాపాడు కోవటానికి వీలుగా మరణాన్ని నా కొరకు సుఖవంతం చెయ్యి. (ముస్లిం)

**ఆరోగ్యం, నీతినడవడికలు మొదలగు సుగుణాలు ప్రసాదించమని కోరుతూ చేసే ప్రార్థన**

**"అల్లాహుమ్మ ఇన్నీ అస్అలుకస్సిహ్హాత వల్ యిఫ్ఫత వల్ అమానత వ హుస్నల్ ఖులుఖి వర్రిజా బిల్ ఖదరి."**

అల్లాహ్! నాకు ఆరోగ్యాన్నీ, శీలాన్నీ, నిజాయితీనీ, ఉత్తమ నడవడికనూ, విధివ్రాత పట్ల



అంగీకార భావాన్నీ ప్రసాదించమని కోరుతున్నాను. (బైహఖీ-సహీహ్)

**సన్మార్గాన్నీ, దైవభీతినీ కోరుకుంటూ చేసే ప్రార్థన**

**"అల్లాహుమ్మ ఇన్నీ అస్అలుకల్ హుదా వత్తుఖా వల్ అఫాఫ వల్ గినా"**

అల్లాహ్! నాకు సన్మార్గాన్నీ, దైవభీతినీ, శీలాన్నీ, నిరపేక్షా భావాన్నీ ప్రసాదించమని వేడుకుంటు న్నాను. (ముస్లిం)

**దుర్గుణాలకు దూరంగా ఉండటం కోసం చేసే ప్రార్థన**

**"అల్లాహుమ్మ తహ్హిర్ ఖల్బీ మినన్నిఫాఖి వ అమలీ మినర్రియా వ లిసానీ మినల్ కజిబి వ ఐనీ మినల్ ఖియానతి ఫ ఇన్నక తాలము ఖాయినతల్ ఆయుని వమా తుఖ్ఫిస్సుదూర్."**

అల్లాహ్! నా హృదయాన్ని కాపట్యం నుండి, నా ఆచరణను ప్రదర్శనా బుద్ధి నుండి, నాలుకను అబద్ధం పలకటం నుండి, కళ్ళను దృష్టి ద్రోహం

https://teluguislam.net

నుండి పరిశుద్ధంగా ఉంచు. కళ్ళు చేసే ద్రోహం, హృదయాల్లో దాగి ఉండే రహస్యాలు సైతం నీకు తెలుసు. (బైహఖీ-సహీహ్)

**సమావేశాల్లో జరిగే తప్పులకు పరిహారంగా చేసుకునే ప్రార్థన**

**"సుబ్‌హానకల్లాహుమ్మ వబిహమ్దిక అష్‌హదు అల్లా ఇలాహ ఇల్లా అంత అస్తగ్‌ఫిరుక వ అతూబు ఇలైక్."**

అల్లాహ్! నీవు నీ స్తోత్ర సమేతంగా (ప్రతి లోపం నుండి) పరిశుద్ధుడవు. నీవు తప్ప వేరొక ఆరాధ్యుడు లేడని నేను సాక్ష్యమిస్తున్నాను. నాకు క్షమాభిక్ష పెట్టమని వేడుకుంటున్నాను. నా వల్ల జరిగిన పాపాలపై నీ సన్నిధిలో పశ్చాత్తాపం చెందుతున్నాను. (తిర్మిజీ - సహీహ్)

**కష్ట సమయాల్లో ధర్మంపై నిలకడగా ఉండటం కోసం చేసే ప్రార్థన**

**"యా ముఖల్లిబల్ ఖులూబ్! సబ్బిత్ ఖల్‌బీ అలా దీనిక్."**



ఓ హృదయాలను తారుమారు చేసేవాడా (అల్లాహ్!) నా హృదయానికి నీ ధర్మంపై నిలకడను ప్రసాదించు. (తిర్మిజీ-సహీహ్)

**సహనం, అణకువ, కృతజ్ఞతా భావాలను కోరుకుంటూ చేసే ప్రార్థన**

**"అల్లాహుమ్మజ్అల్‌నీ షకూరన్ వజ్అల్‌నీ సబూరన్ వజ్అల్‌నీ ఫీ ఐనీ సగీరన్ వ ఫీ అయుని న్నాసి కబీరన్."**

అల్లాహ్! నన్ను కృతజ్ఞుడిగా, సహనం వహించే వానిగా చెయ్యి. నేను నా కళ్ళకు చాలా చిన్నవాడిగా, ప్రజల కళ్ళకు చాలా గొప్పవాడిగా కనబడేలా చెయ్యి. (బజ్జార్)

**మూర్ఖత్వం, దురదృష్టం నుండి శరణు వేడుతూ చేసే ప్రార్థన**

**"అల్లాహుమ్మ ఇన్నీ అవూజు బిక మిన్ జహ్‌దిల్ బలాయి వ దర్కిష్షఖాయి వ సూయిల్ ఖజాయి వ షమాతతిల్ ఆదాయి."**

https://teluguislam.net

దారుణమైన విపత్తుల నుండి, మూర్ఖత్వం నుండి, దురదృష్టం నుండి, నన్ను చూసి నా శత్రువులు సంబర పడటం నుండి అల్లాహ్ శరణు వేడుతున్నాను. (బుఖారీ - ముస్లిం)

**అల్లాహ్ ఆగ్రహం నుండి, ఆయన అనుగ్రహాలు తొలగి పోవటం నుండి శరణు వేడుకుంటూ చేసే ప్రార్థన**

**"అల్లాహుమ్మ ఇన్నీ అవూజు బిక మిన్ జవాలి నీమతిక, వ తహవ్వులి ఆఫియతిక, వ ఫుజఅతి నిఖమతిక, వ జమీయి సఖతిక."**

అల్లాహ్! నీవు అనుగ్రహించిన వరాలు తొలగి పోవటం నుండి, నీవు ప్రసాదించిన క్షేమం కోల్పోవటం నుండి, హఠాత్తుగా శిక్ష వచ్చి పడటం నుండి, ఇంకా ఏ విధంగానయినా సరే నీకు ఆగ్రహం రావటం నుండి నేను నీ శరణు వేడుతున్నాను.

(ముస్లిం)



**దైవప్రవక్త (స) ఈ నాలుగు విషయాల నుండి శరణు వేడేవారు**

**"అల్లాహుమ్మ ఇన్నీ అవూజు బిక మినల్ అర్బయి మిన్ యిల్మిన్ లా యన్ఫా, వ మిన్ ఖల్బిన్ లా యఖ్షా, వ మిన్ నఫ్సిన్ లా తష్బా, వమిన్ దుఆయిన్ లా యుస్మా."**

అల్లాహ్! నేను నాలుగు విషయాల నుండి నీ శరణు వేడుతున్నాను.

1. నిష్ప్రయోజనకరమైన విద్య నుండి (అంటే ఆచరణ లేని విద్య)
2. దైవభీతి లేని హృదయం నుండి
3. ఆత్రం తీరని మనస్సు నుండి
4. అంగీకరించబడని ప్రార్థన నుండి (అహ్మద్)

**సత్యతిరస్కారం, కాపట్యం, దుర్నడత నుండి శరణు కోరుతూ చేసే ప్రార్థన**

**"అల్లాహుమ్మ ఇన్నీ అవూజు బిక మినష్షిఖాఖి, వన్నిఫాఖి, వ సూయిల్ అఖ్లాఖి."**

https://teluguislam.net

అల్లాహ్! సత్యం పట్ల వైముఖ్య ధోరణి నుండి, కపట వైఖరి నుండి, చెడు నడవడిక నుండి నేను నీ శరణు వేడుతున్నాను. (అబూ దావూద్, నసాయి)

**దిగులు, బలహీనత, పిరికితనం, పిసినారితనం, రుణ బాధల నుండి శరణు వేడుకుంటూ చేసే ప్రార్థన**

**"అల్లాహుమ్మ ఇన్నీ అవూజు బిక మినల్ హమ్మి వల్ హుజ్ని వల్ అజ్జి వల్ కస్లి వల్ బుఖ్లి వల్ జుబ్ని వ జలయిద్దయిని వ గలబతిర్రిజాలి."**

అల్లాహ్! నేను దిగులు, దుఃఖం, బలహీనత, సోమరితనం, పిరికితనం, పిసినారితనం, రుణ భారం, ఇంకా ప్రజలు నాపై ఆధిక్యతను సంపాదించటం నుండి నీ శరణు వేడుతున్నాను. (నసాయి)

**భయంకర రోగాల నుండి సురక్షితంగా ఉండటం కోసం చేసే ప్రార్థన**

**"అల్లాహుమ్మ ఇన్నీ అవూజు బిక మినల్ బరసి వల్ జుజామి వల్ జునూని వ మిన్ సయ్యిఅల్ అస్ఖామి."**



అల్లాహ్! నేను తెల్లమచ్చల రోగం నుండి, కుష్ఠు వ్యాధి నుండి, ఉన్మాదం నుండి, ఇంకా ఇతర దుర్భర రోగాల బారి నుండి నీ శరణు వేడుతున్నాను. (నసాయి-సహీహ్)

**చెడు సావాసాల నుండి శరణు వేడుకునే ప్రార్థన**

**"అల్లాహుమ్మ ఇన్నీ అవూజు బిక మిన్ యౌమిస్సూయి, వమిన్ లైలతిస్సూయి, వమిన్ సాఅతిస్సూయి, వ మిన్ సాహిబిస్సూయి, వ మిన్ జారిస్సూయి ఫీ దారిల్ ముఖామతి."**

అల్లాహ్! నా ఇంట్లో చెడు రేయింబవళ్ళ నుండి, చెడు ఘడియల నుండి, చెడ్డ మిత్రుల నుండి, చెడు సావాసాల నుండి నేను నీ శరణు వేడుతున్నాను. (తబ్రానీ-సహీహ్)

**దుర్నడత, చెడు రోగాల నుండి శరణు వేడుతూ చేసే ప్రార్థన**

**"అల్లాహుమ్మ ఇన్నీ అవూజు బిక మిన్ మున్కర**

https://teluguislam.net

**రాతిల్ అఖ్‌లాఖి వల్ ఆమాలి వల్ అహ్‌వాయి వల్ అద్‌వాయి."**

అల్లాహ్! నేను దుర్నడత నుండి, దురాచరణ నుండి, చెడు కోరికల నుండి, హీనమైన వ్యాధుల నుండి నీ శరణు వేడుతున్నాను.

(తిర్మిజీ, తబ్రానీ, హాకిమ్-సహీహ్)

### బహు దైవారాధన నుండి శరణు వేడుతూ చేసే ప్రార్థన

**"అల్లాహుమ్మ ఇన్నీ అవూజు బిక అన్ ఉష్రిక బిక వ అన ఆలము వ అస్తగ్‌ఫిరుక లిమా లా ఆలము."**

అల్లాహ్! నేను బుద్ధిపూర్వకంగా బహు దైవారాధన చేయటాన్నుండి నీ శరణు వేడుతున్నాను. తెలియకుండానే నేను నీతోపాటు మరెవరినైనా భాగస్వామిగా నిలబెడితే దానికి క్షమాపణలు చెప్పుకుంటున్నాను. (అహ్మద్)



### ఇంద్రియాల కీడు నుండి శరణు కోరుతూ చేసే ప్రార్థన

**"అల్లాహుమ్మ ఇన్నీ అవూజు బిక మిన్ షర్రి సమ్‌యీ వ షర్రి బసరీ వ షర్రి లిసానీ, వ షర్రి ఖల్‌బీ వ షర్రి మనియ్యీ."**

అల్లాహ్! నేను నా శ్రవణ కీడు నుండి, దృష్టి కీడు నుండి, నాలుక కీడు నుండి, హృదయం కీడు నుండి, మర్మాంగం కీడు నుండి నీ శరణు కోరుతున్నాను. (అబూ దావూద్, తిర్మిజీ, నసాయి)

### దౌర్జన్యం నుండి శరణు వేడుతూ చేసే ప్రార్థన

**"అల్లాహుమ్మ ఇన్నీ అవూజు బిక మినల్ ఫఖ్‌రి వ అవూజు బిక మినల్ ఖిల్లతి వజ్జిల్లతి వ అవూజు బిక అన్ అజ్‌లిమ అవ్ ఉజ్‌లమ."**

అల్లాహ్! నేను పేదరికం నుండి, (ప్రాపంచిక, పారలౌకిక) వసతుల ఎద్దడి నుండి, (ఇహపరాల) అవమానాల నుండి నీ శరణు వేడుతున్నాను. ఇంకా నేను ఎవరిపైనయినా అత్యాచారం చేయటాన్నుండి, లేదా ఇతరులెవరయినా నాపై అత్యాచారం చేయ

https://teluguislam.net

టాన్నుండి నేను నీ శరణు వేడుకుంటున్నాను.
(నసాయి-సహీహ్)

**దుఃఖం, విచారం తీవ్రమయినప్పుడు ఈ ప్రార్థనలు చెయ్యాలి**

**"లా యిలాహ ఇల్లల్లాహుల్ అజీముల్ హలీము లా యిలాహ ఇల్లల్లాహు రబ్బుల్ అర్షిల్ అజీం. లా యిలాహ ఇల్లల్లాహు రబ్బుస్సమావాతి వ రబ్బుల్ అర్జి రబ్బుల్ అర్షిల్ కరీమ్."**

అల్లాహ్ తప్ప వేరొక ఆరాధ్యుడు లేడు, ఆయన మహోన్నతుడు, వజ్రసంకల్పి. అల్లాహ్ తప్ప వేరొక ఆరాధ్యుడు లేడు. ఆయన గొప్ప అధికార పీఠానికి ప్రభువు. అల్లాహ్ తప్ప వేరొక ఆరాధ్యుడు లేడు. ఆయన ఆకాశాలకు, భూమికి ప్రభువు. మహోన్నత అధికార పీఠానికి ప్రభువు. (బుఖారీ-ముస్లిం)

**"అల్లాహుమ్మ రహ్మతక అర్జూ ఫలా తకిల్నీ ఇలా నఫ్సీ తర్ఫత ఐనిన్ వ అస్లిహ్ లీ షానీ కుల్లహూ లా యిలాహ ఇల్లా అంత."**



అల్లాహ్! నేను నీ కారుణ్యం పట్ల ఆశా భావంతో ఉన్నాను. నన్ను ఒక్క క్షణం కూడా నా మనస్సుకు అప్పగించకు. నా పరిస్థితులన్నింటినీ చక్కదిద్దు. నీవు తప్ప వేరొక ఆరాధ్యుడు లేడు.
(అబూ దావూద్-హసన్)

**"యా హయ్యు, యా ఖయ్యూము బి రహ్మతిక అస్తగీసు."**

ఓ సజీవా! ఓ విశ్వానికి ఆధారభూతుడా! నీ కారుణ్యాన్ని సాధనంగా చేసుకుని నేను సహాయాన్ని అభ్యర్థిస్తున్నాను. (తిర్మిజీ, హాకిం-హసన్)

**"అల్లాహుమ్మ ఇన్నీ అబ్దుక, వబ్ను అబ్దిక, వబ్ను అమతిక, నాసియతీ బియదిక, ఖాజిన్ ఫియ్య హుక్ముక, అద్లున్ ఫియ్య ఖజావుక, అస్అలుక బికుల్లి ఇస్మిన్ హువ లక సమ్మైత బిహీ నఫ్సక, అవ్ అన్జల్తహూ ఫీ కితాబిక అవ్ అల్లమ్తహూ అహదన్ మిన్ ఖల్ఖిక అవ్ ఇస్తాసర్త బిహీ ఫీ ఇల్మిల్ గైబి ఇందక అన్ తజ్అలల్ ఖుర్ఆన రబీఅ**

https://teluguislam.net

**ఖల్‌బీ వ నూర సద్రీ వ జలాఅ హుజ్‌నీ వ జహాబ హమ్మీ వ గమ్మీ.”**

అల్లాహ్! నేను నీ దాసుణ్ణి. నీ దాసదాసీల కుమారుణ్ణి. నా నొసలు నీ చేతిలో ఉంది. నీవు జారీ చేసే ప్రతి ఉత్తరువు నాపై అమలు పరచబడ గలదు. నా విషయంలో నీవు చేసే తీర్పు న్యాయంతో కూడుకున్నది.

నీవు నీ కోసం యిష్టపడిన, నీ గ్రంథంలో అవతరింపజేసిన, నీవు నీ సృష్టికి నేర్పించిన, నీ అగోచర జ్ఞానంలో భద్రంగా ఉంచిన పేర్లను సాధనంగా చేసుకొని అడుగుతున్నాను, ఖుర్‌ఆన్‌ను నా హృదయానికి వసంతంగా, నా ఉదరానికి జ్యోతిగా, నా దుఃఖవిచారాలను దూరం చేసే సాధనంగా చెయ్యి.” (అహ్మద్)

## సహనం చాలా అవసరం

ఒకసారి దైవప్రవక్త (స) తన సహచరులకు హితబోధ చేస్తూ, “దాసుడు ప్రార్థన స్వీకరణ విషయంలో తొందర పడకుండా, పాపాన్నిగాని, బంధు వియోగాన్నిగాని కోరుకోకుండా ప్రార్థిస్తే అతని ప్రార్థన స్వీకరించబడుతుంది” అని అన్నారు. అది విని సహచరులు, “తొందరపడట మంటే ఏమిటి దైవప్రవక్తా!” అని సందేహం వెలిబుచ్చారు. అందుకు ఆయన, “ప్రార్థన చేసే వాడు, నేనెన్నో సార్లు ప్రార్థనలు చేశాను. కాని ఒక్క ప్రార్థన కూడా స్వీకరించబడినట్లు నాకు కనపడలేదు” అని అంటాడు. అలా ఆలోచించు కొని, విసిగిపోయి అసలు ప్రార్థించడమే మానే స్తాడు. (ఇదే తొందర పాటంటే!)” అని చెప్పారు. (ముస్లిం)

https://teluguislam.net

## దుఆ ఇలా చేయండి!

(గమనిక: ఈ శీర్షికలో పేర్కొనబడుతున్న అంశాలన్ని గత శీర్షికల్లో వివరించబడినవే. అయితే ప్రార్థన చేసే సంపూర్ణ విధానం పాఠకులకు ఒకేచోట లభించాలన్న ఉద్దేశ్యంతో ఆ అంశాలన్నింటిని ఒకే చోట ఈ విధంగా సమకూర్చడం జరుగుతోంది.)

✦ ప్రార్థించే ముందు వుజూ చేసుకొని ఉండటం ఉత్తమం. ప్రార్థన చేసేచోటు కూడా పరిశుభ్రంగా ఉండేట్టు చూసుకోండి.

✦ చేతులెత్తకుండానయినా ప్రార్థన (దుఆ) చేయవచ్చు (ముస్లిం). కాని చేతులెత్తి ప్రార్థించటం సున్నత్ (బుఖారి).



✦ ఒకవేళ చేతులు ఎత్తి ప్రార్థిస్తున్నట్లయితే భుజాల వరకు పైకెత్తి దుఆ చేయండి. (తిర్మిజీ)

✦ దుఆ చేసేటప్పుడు అరచేతులు ముఖం వైపు ఉండాలి. (అబూదావూద్)

✦ **వినమ్రత, అణకువ:** అల్లాహ్ సన్నిధిలో ప్రార్థించేటప్పుడు వినయ వినమ్రతలు, అణకువ భావాలు ఉట్టిపడాలి.

✦ **ఏకాగ్రత:** పూర్తి ఏకాగ్రతతో, మనసుని అల్లాహ్ మీద లగ్నం చేసుకొని ప్రార్థించండి. "పరిపూర్ణ విశ్వాసంతో, నమ్మకంతో ప్రార్థించండి. ఏమరుపాటులో, పరధ్యానంలో ఉంటూ చేసేవారి ప్రార్థనలను అల్లాహ్ ఆమోదించడు." (బుఖారి)

✦ **చిత్తశుద్ధి:** ఒక్క అల్లాహ్‌నే ప్రార్థించండి.

https://teluguislam.net

వేడుకోలులో వేరెవ్వరికీ భాగం కల్పించకండి. దివ్య ఖుర్‌ఆన్‌లో ఇలా అనబడింది: మీరు మీ ధర్మాన్ని (ఆరాధనను) అల్లాహ్ కొరకు ప్రత్యేకించుకొని ఆయన్ని వేడుకోండి.

- మీ ప్రార్థనలో ఏ ప్రవక్తనూ, మరే వలీనీ, పుణ్యాత్ముణ్ణీ అల్లాహ్‌కు భాగస్వామిగా చేయకండి. అలా చేస్తే మీ ప్రార్థన స్వీకరించబడదు. పైగా అలా చేసేవారు "బహుదైవారాధన" (షిర్క్) చేసిన పాపానికిగాను నరక శిక్షకు గురౌతారు. (బుఖారి)
- గతంలో మీ వల్ల జరిగిన పాపాలపై మనస్ఫూర్తిగా పశ్చాత్తాపం చెందండి. క్షమాభిక్షకై వేడుకోండి.
- గతంలో చేసిన మంచి పనుల్ని గుర్తుకు తెచ్చుకుంటూ కూడా ప్రార్థించవచ్చు.(బుఖారి) దానివల్ల మీ ప్రార్థనకు బలం చేకూరుతుంది.



- పూర్తి నమ్మకంతో ప్రార్థించండి. (బుఖారి)
- ప్రార్థించే ముందు అల్లాహ్‌ను స్తుతించండి.
- తరువాత దైవప్రవక్త (స)పై దరూద్ పఠించండి. (తిర్మిజీ)
- మీకు కావలసింది చాలా చిన్న వస్తువు కదా! అని అనుకోకండి. (ఎంత చిన్న అవసరమైనా అంతిమంగా దాన్ని తీర్చేవాడు అల్లాహ్‌యే. కనుక) ప్రతి అవసరం కోసం ఆయన్నే వేడుకోండి. (తిర్మిజీ)
- ప్రార్థనను మీ వరకే పరిమితం చేయకుండా పరుల కోసం కూడా ప్రార్థించండి. (బుఖారి)
- ముందు మీ కోసం ప్రార్థించుకోండి. ఆ తర్వాత మీ తల్లిదండ్రుల కోసం, సోదరీ సోదరుల కోసం, మొత్తం ముస్లిం సమాజం కోసం ప్రార్థించండి. (ముస్లిం)

https://teluguislam.net


- "అల్లాహ్ మహోన్నత నామం" (ఇస్మె అజమ్) ఆధారంగా ప్రార్థిస్తే ఆ ప్రార్థన ఎంతో శక్తివంత మైనదవుతుంది. (46 వ పేజీ చూడండి)
- మంచి మంచి పదాలను కూర్చి కృత్రిమంగా ప్రార్థించకండి. అంటే అల్లికైన పదజాలంతో కవితా ధోరణిలో ప్రార్థించకండి (బుఖారి). మీ బాధ, మీ ఆవేదన, మీ స్తుతి, సంతోషం అత్యంత సహజంగా మీ అంతరంగం నుంచి ఉప్పొంగి రావాలి.
- సమగ్రమైన ప్రార్థనలు (అంటే పదాలు తక్కువగా ఉండి ఎంతో ఎక్కువ భావం కలిగినటువంటి ప్రార్థనలు) చేయండి. ఇందు కోసం దైవప్రవక్త ముహమ్మద్ (స)ద్వారా నిరూపిత మైన వేడుకోలు వచనాల ద్వారా ప్రార్థించటం ఎంతో ఉత్తమం. వాటితో ఆ ఉద్దేశమూ



నెరవేరుతుంది. ప్రవక్త (స)ను అనుసరించిన పుణ్యమూ దక్కు తుంది.

- అల్లాహ్ నుంచి మీరు కోరుకుంటున్న విషయం మీకు చాలా ముఖ్యమైనదయితే ప్రార్థనా వచనాలను మూడేసి సార్లు పలకండి. (ముస్లిం)
- ప్రార్థన చివర్లో 'ఆమీన్' పలకటం మర్చిపోకండి. (ముస్లిం)
- చివర్లో కూడా మరో మారు దరూద్ పఠించండి. ఆ తర్వాత అల్లాహ్‌ను ప్రస్తుతిస్తూ ప్రార్థన (దుఆ) ముగించండి. (ముస్లిం)

https://teluguislam.net







## మీరు చదివారా!

ఇస్లామీయ మూల విశ్వాసాలు, జీవన విధానం, శుచీ శుభ్రతలు, నమాజ్, దుఆలు, రమజాన్ ఉపవాసాలు, పండుగలు, హజ్, జకాత్, అఖీఖా, నికాహ్ మొదలగు ప్రధాన శీర్షికలన్నిటినీ సమీకరించుకున్న అరుదైన ముస్లిం గైడ్.

## ప్రత్యేకతలు

- ఇస్లామీయ మూల విశ్వాసాల సంపూర్ణ వివరణ
- ధార్మిక ప్రాథమిక అంశాల సమాచారం
- ఖుర్ఆన్ హదీసుల వెలుగులో ఇస్లామీయ ఆరాధనలు
- తెలుగునాట అత్యధిక మంది తెలుగు ఇస్లామీ సాహిత్య ప్రియులను అలరిస్తున్న పుస్తకం

**ప్రతి ముస్లిం ఇంట్లో ఉండవలసిన పుస్తకం**

**మీరూ చదవండి! మీ బంధుమిత్రులకూ ఇవ్వండి!!**

శాంతిమార్గం పబ్లికేషన్ ట్రస్ట్, సెల్: 9676144697


https://teluguislam.net

# మా ప్రచురణలు

1. ఇస్లామీయ ఆరాధనలు
2. దివ్యఖుర్‌ఆన్ సారాంశం
3. హజ్ యాత్ర విధానం
4. అంతిమ దైవగ్రంథం ఖుర్‌ఆన్ (అహ్సనుల్ బయాన్)
5. అహ్సనుల్ బయాన్ (తెలుగు ఆవాజ్)
6. అహ్సనుల్ బయాన్ (ఉర్దూ ఆవాజ్)
7. అహ్సనుల్ బయాన్ చిన్న ఖుర్‌ఆన్
8. ఖుర్‌ఆన్ కథామాలిక
9. రమజాన్ నెలలో రఫీ ఏం చేస్తాడు?
10. రమజాన్ నెల ఉపవాసాలు (మల్టీ కలర్)
11. జకాత్ (మల్టీ కలర్)
12. ఉపవాస దీక్షకులకు ముప్పై పాఠాలు
13. ఖుర్‌ఆన్ తేనియలు
14. 30వ పారా (అరబీ ఉచ్చారణతో)
15. ఇస్లాంను అర్థం చేసుకుందాం!
16. పసిడి పూలు
17. ఉదయం సాయంత్రం దుఆలు
18. దుఆ - దివ్యౌషధము
19. రోజువారీ ప్రార్థనలు
20. ఆఖరి ఇటుక
21. దైవ ప్రవక్త యేసు (అ) జీవిత గాధ
22. యేసు (అ) జీవిత సత్యాలు
23. ప్రతి ముస్లిం తెలుకోదగిన ప్రాథమిక పాఠాలు
24. దైవప్రవక్త (స) జీవితంలో ఒకరోజు
25. మహోదయులు ముహమ్మద్ (స)
26. నేలపై నిండు చంద్రుడు
27. అమృత వచనాలు
28. ఇస్లాం మరియు అరబీ వాచకం గ్రేడ్-1
29. 150 దైవప్రవక్త (స) హదీసులు
30 ఇస్లామీయ నికాహ్ విధానం
31. ఇస్లామీ నికాహ్ (ఉర్దూ)
32. దావా స్టిక్కర్లు
33. ఉమ్రహ్ ఇలా చేద్దాం! (ఫోల్డర్)
34. ఈయన గురించి మీరు తప్పక తెలుసుకోవాలి (పోస్టర్)
35. క్యాలెండర్ (ప్రతి సంవత్సరం)
36. దుఆ (చిన్న ఫోల్డర్)
37. కెరీర్ గైడెన్స్ ఛార్ట్

***

https://teluguislam.net

## *How to Make Dua?*

### విశ్వాసి చేతిలో ఆయుధం 'దుఆ'

కేవలం కష్టాలను దూరం చేసుకోవటానికే కాదు, ఈ లోకంలో సంతృప్తికర ఆనందాన్ని అందుకోవాలన్నా, సుఖమయ సంతోషాన్ని తమ స్వంతం చేసుకోవాలన్నా మనిషికి ప్రార్థనే ఏకైక సాధనం.

**SHANTI MARGAM PUBLICATION & CHARITABLE TRUST**
(Regd. 406/2013)
Jah Manzil, Beside Quadria Masjid
Sayeedabad Colony, Hyderabad.
Cell : 9676144697, 7386785012
E-mail: shantimargam@gmail.com

https://teluguislam.net